Reg. No. 1118. విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

315830

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 3-11-1943 No. 179

సామ్రాజ్యసలహా సంఘము: ప్రభువుల సభలో చర్చ

వెస్టుమినిస్టరు, నవంబరు 2:—

సామ్రాజ్య సలహాసంఘము నొకదాని నేర్పరుపవలెననియు, ఈ సంఘమునకు స్థిరమైన కార్యాలయ మొకటి యుండవలెననియు, ఈ సంఘము వీలైనప్పుడు అటావా, కాన్‌బరా, ప్రిటోరియా, వెల్లింగ్టను లలో సమావేశము కావలెననియు ఆస్ట్రేలియా ప్రధాని కర్టిను గావించియుండిన సూచనపై నేడు ప్రభువులసభలో చర్చ జరిగెను.

కర్టిను గారిసూచన వామోదించుచు ఎలిబాంకు ప్రభువు యిట్లు చెప్పెను:—

సామ్రాజ్యమునందలి దేశములన్నియు కలసి పనిచేయునప్పుడే భవిష్యత్ ప్రపంచ శాంతిని బాగుగా రక్షింపవీలగుననియు, ఈ బాధ్యతను ఒక్క బ్రిటను సరిగా నిర్వహింపజాలదనియు కర్టిన్ గారు విశ్వసించుచున్నారు. బ్రిటను అంగబలము, అర్థబలము పరిమితములు. సామ్రాజ్యదేశము లన్నియు కలియుచో అపారమగు అంగబలము అర్థబలము మనకుండును. యుద్ధానంతరము సామ్రాజ్యదేశము లన్నియు రక్షణవిషయమునను విదేశాంగ వ్యవహారముల విషయమునను ఒకే పద్ధతి నవలంబించుచో ప్రపంచములో శాంతిస్థాపన సుకరమగును.

కర్టిను సూచనలనుండి నేను తీయు సారాంశము లేదనగా:—

సామ్రాజ్యభవిష్య రక్షణసరళులకు ఇంపీరియల్ కౌన్సిలెన్సు చాలదు. ఎంపైర్ కౌన్సిలు (సామ్రాజ్య కార్యవర్గము) ఇంపీరియల్ కౌన్సిలెన్సులకే సలహాసంఘముగా నుండవలెను. కాని ఇంపీరియల్ కౌన్సిలెన్సులకే గాక ఈ సంఘము అప్పుడప్పుడు సమావేశమై సామ్రాజ్యవ్యవహారములను చర్చించుచుండవలెను. ఇందుకు అటావా అనుకూలముగా నుండును. ఎందువల్ల ననగా ఆస్ట్రేలియా, న్యూజిలాండులు ఆవలివైపునున్నవి కామన్ వెల్తులో ముఖ్యమైనట్టియు, బలీయమైనట్టియు, ఎంపైర్ కౌన్సిలులో సభ్యత్వము వహించునని మనము ఆశించుచున్నట్టి భారతదేశము వాటి మధ్యగా నున్నది. రాబోవు సామ్రాజ్య సభవారు కర్టిన్ గారి సూచనను సానుభూతితో విచారింపవలెనని కోరుచున్నాను.

బెన్నెటు ప్రభువు

'సామ్రాజ్యమంతటికిని ఒకే విదేశాంగ విధాన ముండవలెను. లేదా సామ్రాజ్యము అదృశ్యమగును. సామ్రాజ్యమునందలి ప్రతి దేశము లండనులో ఒకప్రభ్యుని యుంచవలెను' అని బెన్నెటుప్రభువు చెప్పెను.

క్రాన్‌బోరన్ ప్రభువు ప్రత్యుత్తరము

అధినివేశముల మంత్రి క్రాన్‌బోరన్ ప్రభువు చర్చకు ప్రత్యుత్తర మిచ్చుచు యిట్లు చెప్పెను:—

'బ్రిటిష్ కామన్ వెల్తు పరిస్థితులు సామ్రాజ్యపరిస్థితులు యెప్పుడును ఏకరూపముగా నుండునని కావు. మార్పు చెందుచుండును. కావున సామ్రాజ్య వ్యవహారములను సమన్వయము చేయు యేర్పాట్లుగూడ యెప్పుడును ఏకరూపమున నుండక మారుచుండవలెను. ప్రస్తుత యేర్పాట్లలో మార్పులుచేసి, సామ్రాజ్యమునందలి వివిధ దేశములవారును తరుచుగా సమావేశమగు నవకాశ మెసంగు ప్రభుత్వమువారు యెల్లప్పుడును సిద్ధముగా నున్నారు. అధినివేశప్రభుత్వములు తమ ప్రజలకు బాధ్యత వహించుచున్నవి. ఈ బాధ్యతను యితరులపై బెట్టు సూచనను అధినివేశములు గాని, బ్రిటనుగాని యెన్నటికిని ఆలోచింపరు. అధినివేశములు తమ వ్యవహారములను తామే మాయకొనవలెనని బ్రిటిషుప్రభుత్వమువారును, అధినివేశములును పట్టుపట్టెదరు. ఒక సలహాసంఘముండవలెనని కర్టిన్ గారు తలచుచున్నారు. ప్రస్తుత యేర్పాట్లకు ఆయన అధ్యంతరము చెప్పుటలేదు. సామ్రాజ్యమంతటిని ఒకసలహా స్థాయిసంఘ మేర్పరిచి ప్రస్తుత యేర్పాటును విస్తరింపజేయవలెనని ఆయన ఉద్దేశ్యము. ఇది విచారింపదగ్గ సూచనే. నేడు దానిని విమర్శింపబూనుకొనను. ఇంపీరియల్ కౌన్సిలెన్సు సభ అధినివేశముల ప్రధానులసభ జరుగవీలైనప్పుడు ఈ సూచన తప్పక చర్చకు వచ్చును. ఈ విషయమును యిప్పుడు చర్చించుట అనుచితము.'

—

జయప్రకాశనారాయణ ఆరోగ్యము

పంజాబు అసెంబ్లీలోప్రకటన

లాహోరు, నవంబరు 1:—

శ్రీ జయప్రకాశనారాయణగారు యితీవల పంజాబులో అరెస్టు చేయబడినవారు ఆరోగ్యంగా నున్నారనియు, అరెస్టయినపుడు ఆరోగ్యంగా నుండిరనియు, మామూలు తూకం కలిగియున్నారనియు, తరువాత అతని ఆరోగ్యం చెడలేదనియు పంజాబు అసెంబ్లీలో ప్రశ్నలకు జబాబుగ పార్లమెంటరీ కార్యదర్శి తెలిపెను. వారికి 1 వ తరగతి ఆహారం సదుపాయాలు యిస్తున్నారు. పుస్తకాలు పత్రికలు యిస్తున్నారు.

ఇటలీరాజు పదచ్యుతి జరుగునా?

ఇటలీ ప్రజల నిర్ణయంమీద ఆధారపడివుండును

లండను, నవంబరు 2:—

ఇటలీలో ప్రజాప్రాతినిధ్య మంత్రివర్గము స్థాపించునట్లు మిత్రప్రభుత్వాలకు మార్షలు బాడోగ్లియో యొసగియున్న వాగ్దానమునను పరించి జయగుచున్న ప్రయత్నాలవల్ల యిపుడు ఇటలీరాజు విక్టరు ఇమాన్యుయల్ రాజ్యాధికారం వదులుకోవలసియుండునా అనే విషయంగా నున్న దరాయిటరు రాజకీయవిలేఖరికి తెలుస్తున్నది. స్వతంత్ర రాజకీయభావాలు విశ్వాసములు కల కొంటు స్పాన్జా, సినార్ క్రాస్ వంటివారికి కొత్త ప్రభుత్వమున స్థానమిచ్చుట న్యాయమని ప్రజాభిప్రాయముగా నున్నట్లు మార్షలు బాడోగ్లియోగారికి విదితమైయున్నది. కాని కొంటు స్పాన్జాగాని లేక, సినార్ క్రాస్‌గాని ఇమాన్యుయల్ రాజుగారికి సేవచేయుటకు యిష్టపడుట లేదు. యువరాజు అంబర్టోగారి విషయమున కూడా యిట్టి విముఖతే కలదని కొన్ని వర్గాలవారు ఎరుచుచున్నారు. రాజుగారి మనుమడు 7 యేండ్ల వయస్సు గల విక్టరు ఇమాన్యుయల్ రాకుమారునికి రాజ్యాధికార మిచ్చుట నుంచిదని కొందరు సూచిస్తున్నారు. కాని ఇటలీరాజు రాజ్యాధికారం వదలుకొనుట ఇటలీ ప్రజల నిర్ణయంమీద ఆధారపడియున్నది.

పత్రికాసంవాదకులకు రాజప్రతినిధి విందు

న్యూ ఢిల్లీ, నవంబరు 2:—

న్యూ ఢిల్లీలో సమావేశం కాబోతున్న అఖిలభారత పత్రికా సంపాదకుల స్థాయి సంఘసభ్యులను రాజప్రతినిధి నవంబరు 4 తేదీ సాయంత్రం విందుకు ఆహ్వానించినట్లు తెలియుచున్నది.

రష్యన్ సేనల క్రిమియా ప్రవేశము: జర్మను సేనలకు దిగ్బంధము

కాకోవా రష్యనులవశము

మాస్కో, నవంబరు 2:—

రష్యను సేన క్రిమియాలోనికి చేరియున్నది. క్రిమియానుండి జర్మను సేన బయటికి పారిపోవుటకుగల మార్గములన్నియు రష్యనులు బంధించిరి. పెరికోపు రష్యనుల వశమైనది. ఆర్మియాంస్కు అనునది పెరికోపుకు నైరృతిగా 5 మైళ్ళలో నున్నది. ఆర్మియాంస్కు కూడా రష్యను వశమైనది. దానిని బట్టిచూడగా పెరికోపు భూసంధిమీదుగా క్రిమియాలోనికి పోవు రైలుమార్గమువెంట రష్యనుసేనలు క్రిమియాలోనికిన్నీ, క్రిమియా ముఖ్యపట్టణమైన సింఫెరోపోలుకున్నూ యీవరకే చాలాదూరము పోయినవని తెలియుచున్నది.

టోల్యూఖిను అను రష్యను సేనానియొక్క పెద్దసైన్యమున్నూ మారిపోలోస్కీ అను రష్యను సేనానియొక్క పెద్ద సైన్యమున్నూ నీపరునదీముఖద్వారమువద్దనున్న ఖెర్సను అనుపట్టణమునను వశపరచుకొనుటకై అతివేగంగా ముందుకు పోవుచున్నది. క్రిమియావద్దనున్న జర్మను సైన్యశేషమును నిరోధించుటకై రష్యనులు పురోగమించుచున్నారు. జర్మనులు అతిశీఘ్రంగా పరువెత్తిపోవుచున్నారు. రష్యను సేనలను ఎదిరించుటకు ఆజర్మనులు కించిత్తయినను ప్రయత్నించుటలేదు.

క్రిమియాలో నున్న జర్మను సేనలను సంహారించుటకై రష్యనుసైనికులు ఆకాశగోడుసులతో విమానాల మీదనుండి క్రిమియాలోనికి దిగారని స్వీడెనులోని పైడెంగెను పత్రికకు బర్లినువిలేఖరి వ్రాసెను.

క్రిమియోలోగల రంగంలోనే యుద్ధము అతితీవ్రంగా విషమంగా ఉన్నదని ఒక జర్మను సైనికాధికారి చెప్పెనని స్వీడెనులోని పెటెంస్కాడాగ్ బ్లాడెటు అను పత్రికకు బర్లినువిలేఖరి వ్రాసెను.

కాకోవ్కా రష్యను వశమైనది

టెలిస్లావుకు ఎదురుగా 12 మైళ్ల దూరములో నీపరునదిమీద కాకోవ్కాపట్టణం కలదు. నీపరునదీముఖద్వారమువద్ద నున్న ఖెర్సను అనుపట్టణమునకు ఉత్తరముగా 40 మైళ్ల దూరంలో కాకోవ్కా ఉన్నది. కాకోవ్కాను రష్యనులు ఆక్రమించిరి. ఇచటినుండి రష్యను సేన ఖెర్సను మీదికి దండెత్తుచున్నది.

నీపరునది దిగువ ప్రాంతంలో మెరిటోపోలుకు 70 మైళ్ల దూరంలో జపాడ్నీ కెయిరీవద్ద జర్మను సేనలను భేదించుకొని రష్యనులు ముందుకు పోయిరి. ఆర్మియాంస్కువద్ద నుండి రష్యను సేనలు ఇంకా అపారంగా ముందుకు చొచ్చుకొని వచ్చుచునేయున్నవి. జర్మనులు చెల్లాచెదరై ఎక్కడి యుద్ధసామగ్రిని అక్కడనే విడిచిపెట్టి పారిపోవుచున్నారు.

పెరికోపుకు వాయవ్యంగా 20 మైళ్ల దూరములో నున్న కౌలంచకునగర పరిసరములపద్ద పోరాటం జరుగుచున్నది.

నీపరునదికిన్నీ కారాకినిస్కీ సముద్రమునకున్ను మధ్య పారిపోవుచున్న జర్మను సేనలను రష్యనులు వెంటాడి తరుముచున్నారు.

పాడోస్కును రష్యను లాక్రమించిరి

పెరికోపుకు 40 మైళ్లు పశ్చిమంగా నల్ల సముద్ర తీరమందున్న పాడోస్కు అను పట్టణం రష్యనుల వశమైనది.

జర్మను సేనలకు దిగ్బంధనము

గెనిచెస్కుకును, పెరికోపుకును మధ్య శివాష్ కోస్తావద్ద పెద్ద జర్మను సేన పారిపోవుటకు వీలులేకుండా నలువైపుల రష్యను సేనలచే ఆవరింపబడి బంధితమైయున్నది. రష్యను డైవుబాంబు విమానాలు క్రిమియాద్వీపకల్ప ప్రవేశద్వారము మీద తీవ్రంగా విమానదాడులను సాగించుచున్నవి.

మరొక జర్మనుసేన జాపోర్జీ నుంచి కాకోవ్కావరకు విస్తరించి నీపరునదిని దాటుటకు యత్నించుచున్న రష్యనుల నెదిరించి యీజర్మను సేన పోరాడుచున్నది.

కాకోర్కుకు దిగువనున్న ఖర్సను నగరంమీదకే రష్యను సేన దండెత్తుచున్నది.

నీప్రో పెట్రోస్కుకు సైరుతిగా ఒక జర్మను టాంకు డివిజను పూర్తిగా రూపుమాపబడెను.

జర్మనులు చాలా ప్రాంతములందు గ్రామాలలో తప్పించుకొని తిరిగి తిరిగి చిట్టచివరకు సమీపంలో ఉన్న రష్యను పటాలము శరణు వేడి లొంగిపోవుచున్నారు.

నీపరునదిని దాటి పారిపోవుటకు జర్మను సైన్యం చాలా ప్రయత్నంచేయుచున్నది.

ఆ రీతిగా నదిని దాటి పారిపోవలెనని యత్నించిన జర్మను సైనికులు అనేకవేలమంది హతులైరి. లేదా నదిలో మునిగిపోయిరి.

క్రివాయిరోగురంగం

క్రివాయిరోగురంగంలోనే జర్మనులు చాలా ఎదురుదాడులు సాగించిరి. కాని జర్మనులకు చాలానష్టము కలిగెను. క్రివాయిరోగురంగంలో గత రెండు వారములనుండియు తీవ్రపోరాటం జరుగుచునే యున్నది. క్రివాయిరోగు పట్టణమునకు ఉత్తరముగా నున్న రక్షణస్థానములనాక్రమించుటకొరకై రష్యనులు పోరాడుచున్నారు. ప్రతిదుర్గమువద్దను పోరాటం జరిగినది. క్రివాయిరోగుకు పడమరగానున్న పెద్దబాటమీదనున్న రష్యనుసేనతో గత 3 దినములనుండియు జర్మను టాంకుదళము పోరాడుచున్నది.

రష్యా ఉత్తరభాగంలో వైటెబ్స్కుకు ఆగ్నేయంగా ఒకప్రదేశమును జర్మనులు చాలాకాలమునుండియు బందోబస్తుచేసికొనుచుండిరి. అది చాలా ఎత్తయినప్రదేశం. దానిని రష్యను లిప్పుడు పట్టుకొనిరి.

జర్మనుప్రకటన

లండను, నవంబరు 2:—

నేడు మంగళవారంరాత్రి జర్మనురేడియో యిట్లు ప్రకటించెను:—

నీపరునదిదిగువభాగములో రష్యనుసేనలు ముందుకు వచ్చి జర్మనురక్షణస్థానములను ఛేదించెను.

(4 వ పేజీ చూడుడు)

మాస్కో సభా నిర్ణయాలు మిత్రరాజ్యాలలో సంతసము

మాస్కో, నవంబరు 2:—

మాస్కో నిర్ణయాల విషయమై ఇక్కడ చాలా మంచి అభిప్రాయములు యుంటున్నది. ఈ సంభాషణల ఫలితముగా గొప్ప నిర్ణయాలే జరిగినట్లును యికముందు యీ మూడు రాజ్యాలు పరస్పరముగా యెక్కువ సహకారంతో వ్యవహరించుటకు యిపుడు మార్గమేర్పడినదనియు యిక్కడ అభిప్రాయమై యున్నది.

బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు అభిప్రాయం దెలుపుతూ, భావికాలమున ప్రపంచమున సుస్థిరమగు శాంతిని స్థాపించుటకు ఈ నిర్ణయాలు విశేషముగా తోడ్పడునని యు, కార్యాచరణ విధానములను నిర్ణయించుటకు ఒక అంతర్జాతీయ కమిటీ కూడా నియమింపబడుననియు దెలుపుతూ సంభాషణలు సామరస్యముతో జయప్రదముగా కొనసాగినందుకు సంతృప్తి దెలిపిరి.

కార్డెల్ హుల్‌గారి అభిప్రాయం

ప్రపంచములో ముఖ్యదేశాలు పేర్వేరుగా వీలిపోయి తమ తమ పనులు సాధించుకొనేపద్ధతి మాని యిపుడు అందరును ఏకముగా కలిసి కార్యాచరణపద్ధతి అవలంబించుటకు యీ సభలో నిర్ణయాలు జరిగెను. ఈ మూడు రాజ్యాలు ఆలోచనలు సాగించి నిర్ణయాలను ఆచరణలో పెట్టుటకు ఆ యా దేశాల ముఖ్యపట్టణాలలో స్థానిక కమిటీలు ఏర్పాటు చేయబడినవి.

జర్మనీకి చావుదెబ్బ

మిత్రదేశాలమధ్య విభేదాలు కలుగునని ఆశపెట్టుకొన్న జర్మనీకి మాస్కోనిర్ణయాలు చావుదెబ్బగా నున్నదని లండనులో అభిప్రాయమై యున్నది.

మాస్కో సంభాషణల అత్యంత ముఖ్య ఫలిత మేమనగా లండనులో వెంటనే యూరోపు వ్యవహారాల సలహాసంఘము యొక్క నియామకము. దీనివల్ల విశేషప్రయోజనము చేకూరగలదని బ్రిటిషువారి అభిప్రాయమైయున్నది.

టి. వి. సూంగ్‌గారు

మాస్కో నిర్ణయాలను చైనా ఉత్సాహముతో గ్రహించినట్లు విదేశాంగమంత్రి టి. వి. సూంగ్‌గారు చెబుతి యీ నిర్ణయాలవల్ల త్వరలో మేలు సిద్ధించగలదని ఆశించిరి.

నాక్సు అభిప్రాయం

మాస్కో సంభాషణల ఫలితాలు మిత్రదేశాలను ఏకమొనర్చి శత్రుపతనమునకు సహాయపడునని కలనలు నాక్సుగారు అనిరి.

కొత్త ఏమీ లేదు

ఇతరదేశాల ప్రసక్తి తమకు అనవసరమనివాదము చేసికొందరు అమెరికను కాం

(4 పేజీ చూడుడు)

రాజకీయ ఖైదీలను విడువవలెను

భారత అసెంబ్లీలో రంగయ్యనాయుడుగారి తీర్మానం

ఢిల్లీ, నవంబరు 2:—

కేంద్రశాసనసభలో యిరువురు కాంగ్రెసుసభ్యులు తీర్మానాలు ప్రశ్నలు నోటీసు పంపిరి. 8 గురు బసలు యేర్పాటు చేయమని కోరిరి. మూడేండ్లనుండి సభను బహిష్కరించిన కాంగ్రెసుసభ్యులలో తిరిగి సభకు హాజరు కావాలను అభిలాష కలుగుచున్నది. సర్దారు మంగళసింగుగారు (పంజాబు) ప్రశ్నలు పంపిరి.

రాజకీయ నిర్బంధితులను ఖైదీలను దౌర్జన్య నేరంలేని వారందరిని విడుదలచేసి ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనం తొలగించుటకు తోడ్పడవలెనని కోరుచు ఒక తీర్మానమును గద్దె రంగయ్యనాయుడుగారు పంపిరి.

—

శ్రీమతి జేతిసిఫిమాలినీ

నర్సింగ్ అసోసియేషను సభ్యత్వము గోల్పోయెను

కరాచీ, నవంబరు 3:—

సింధు ఎసెంబ్లీ డిప్యుటీ స్పీకరగు శ్రీమతి జేతిసిఫిమాలినీకన్య నర్సింగ్ అసోసియేషనులో ఎసెంబ్లీప్రతినిధిగా నుండుటచే ఈమె భటులకు హాజరుకాజాలకపోయెను. ఈకారణమున ఆమె సభ్యత్వమును రద్దుచేసి ఆమెస్థానే నర్సింగ్ అసోసియేషనువారు సింధు ఎసెంబ్లీయందలి మరియొక సభ్యురాలగు జి. ఆలన్నా సతిని నియోజించిరి.

—

డా. గోపీచందు భార్గవ

లాహోరు, నవంబరు 3:—

సెయిల్‌కోటు జెయిలులో జబ్బుగానున్న పంజాబు ఎసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు డా॥ గోపీచందు భార్గవ గారు చికిత్సకుగాను లాహోరు మార్చబడుచున్నారు. ఇట్లు మార్చుటకు పంజాబు ప్రభుత్వమువారు ఉత్తరువులు జారీచేసిరని తెలియుచున్నది.



మానవజైతన్యాన్ని అధునికజీవితం అన్నివిధాలా ఉద్వేగపరచటంవల్ల మానవుడు తన శక్తిని దుర్వ్యయపరచి చివరకు తన "వరాలమీద జీవించటం" మొదలు పెడతాడు. అటుపైన కలిగే విపత్తు డాక్టర్లకందరికీ సుపరిచితమైనదే: అలసి, శక్తి క్షీణించటమూ, ఇంద్రియవాంఛలు పన్నగిరటమూ, ఒక్కొక్కప్పుడు మానవుడు పూర్తిగా కూలిపోవటమూనూ.

త్వరలో మేలుకోండి!

మీయ మితంపాటించక మసలుతూన్నట్లయితే మీ ఆరోగ్యం సంపూర్ణంగా కిదిలమయేదాకా ఉపేక్షించక నేడే అలంబిక్ వారి నెర్వితోన్ పుచ్చుకొనటం ప్రారంభించండి. ఈ అద్భుతమైన టానిక్కు మీ నరాలకు కొత్తజీవం చేకూర్చి మీకు మాతన శక్తినిస్తుంది. ఆదికైనా లాభంపొందగలందులకు నెర్వితోను పుచ్చుకునే కాలంలో మీరు మీ వ్యాపకాలను చాలవరకు తగ్గించటం మంచిది.

Alembic నెర్వితోన్

నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా.

భారత క్షామము: ఎమెరీ ఆత్మసంతృప్తి

లండనుసభలో బ్రిటిషుప్రముఖుల నిరసనము

లండను, నవంబరు 1:—

భారతదేశమునందలి దుర్భరక్షామమును తొలగించుటకు చర్య గైకొనవలె ననని ఇండియా రిలీఫ్ కమిటీవారు లండనులో సమావేశపరిచినసభలో నేటిరాత్రి పార్లమెంటుసభ్యులు, ఒక సుప్రసిద్ధ నర్తకి, మతగురువులు విజ్ఞాపనలు గావించిరి.

క్షామము విషయమై కామన్సుసభలో జరుగనున్న చర్చవిషయమై పార్లమెంటు సభ్యులను ఛార్లస్ ఆమర్‌గారు ప్రస్తావించి ఈ విషయమెంత అవసరమైనదో ప్రభుత్వంవారికి వెలుపలివారి మూలకముగా తెలియుట మంచిదని చెప్పెను. కామన్సుసభలో నిటీవల ప్రశ్నలకు సమాధానము చెప్పుచు ఇండియా మంత్రి ఎమెరీగారు కనబరిచిన ఆత్మసంతృప్తిని ఆమన్‌గారు తీవ్రముగా నిరసించిరి. క్రొత్త రాజప్రతినిధి ఊహాపోహాలను సానుభూతిని కనబరిచెననియు, పాత రాజప్రతినిధి తుచ్ఛార్థులనుండ నడచిపోయి, స్థితిగతులు స్వయముగా తెలసికొన బ్రయత్నించినట్లు తాసెన్నడు వినియుండలేదనియు ఆమన్‌గారనిరి.

సుప్రసిద్ధ నర్తకియగు డేమ్ సిబిల్ థారన్‌డైక్ సతి ప్రసంగించుచు ఆరు నావలనిండ ఆహారపదార్థములను పంపిన యెడల ప్రపంచమునందలి ఫిరంగులన్నిటివల్ల కలుగు ప్రయోజనముకంటె యెక్కువ ప్రయోజనము కలుగునని చెప్పెను.

సభాధ్యక్షుడును పార్లమెంటుసభ్యుడును అగు క్లెమెంటు డేవిస్‌గారు మాట్లాడుచు కరువునిధికి యిదివరకే 1250 పౌనులు సమకూరెననియు, సివిల్ సర్వీసు క్లెరికల్ అసోసియేషనువారు 200 గినీలు, ద. వేల్సు గనుల పనివారు 250 పౌనులు పంపిరనియు, సభలో 138 పౌనులు లభించెననియు చెప్పిరి.

విచారణ సంఘ మేర్పరుపవలెను

లండను, నవంబరు 2:—

భారతదేశ క్షామమునుగూర్చి విచారించుటకు నిష్పక్ష పాతముగాను, శీఘ్రముగాను, బహిరంగముగాను నిర్ణయములు గావింపగల ఒక విచారణ సంఘము నేర్పరుపవలెనని భారతస్వాతంత్ర్యమును ప్రపంచమునందలి అన్ని దేశములవారి చేతను అంగీకరింపజేయుట కేర్పరుపబడిన సంఘముయొక్క క్షామ నివారణోపసంఘమువారు నేడు విజ్ఞాపన గావించిరి. పార్లమెంటుసభ్యులును, సదరు సంఘాధ్యక్షుడును కోశాధిపతియగు కోల్ ఎస్. ఎస్. స్వీర్‌మానుగారలు విజ్ఞాపనములో సంతకముంబు గావించిరి.

పార్లమెంటులో సర్వ-పూర్తిగా ఒకరోజు ప్రత్యేకింపవలందకు అసంతృప్తి

వెస్టుమినిస్టరు, నవంబరు 3:—

రాయిటరు పార్లమెంటరీ విలేఖరి యిట్లు వ్రాయుచున్నారు:—

భారతదేశ క్షామ విషయమై పార్లమెంటులో జరుగనున్న చర్చకు పూర్తిగా ఒకరోజు ప్రత్యేకింపవందుకు పార్లమెంటుసభ్యులు అసంతృప్తి జెందియున్నారు. ఇటీవల ప్రకటింపబడిన శ్వేతపత్రములోని విషయములన్నిటిని క్షుణ్ణముగా చర్చించుటకు తగినంతకాలము కావలెనని సభ్యులనుచున్నారు. ఇంతియగాక భారతదేశ ఆహారస్థితికిని తూర్పున యుద్ధవ్యూహరచనా విధానమునకును గల సంబంధములను గూడవారు చర్చింపదలచుచున్నారు. ప్రపంచమంతట ఆహారము కొరవడునని బెంగాలు క్షామము సూచించుచున్నదని వారు తలచుచున్నారు. ఇప్పటి యేర్పాట్లప్రకారము చర్చకు మూడుగంటలకంటె యెక్కువ లభింపదు. ఈ చర్చకు పూర్వము యుద్ధమునకు గాను 125 కోట్ల పౌనులు మంజూరుచేయవలసినదని ఖజానాశాఖామంత్రి ప్రతిపాదించును. ఇందుపై చర్చ దీర్ఘముగా జరుగుచో సమావేశమును పొడిగించుటకు ప్రభుత్వమువారు సంసిద్ధులుగా నుండవచ్చును. భారతక్షామమునకు సంబంధించిన చర్చలో ప్రభుత్వపక్షమున ప్రసంగింపనున్న ఎమెరీ, సర్ జాన్ ఆండర్సన్ గారలు తమ ఉపన్యాసములను తగ్గించి విశేషకాలము సభ్యుల కొసంగదలచుచున్నారు. ఈ చర్చలో పార్లమెంటు సదుద్దేశ్యము చర్చిలుగారికి లేదు. భారతదేశమునకు ఎక్కువగానూ, కడు శీఘ్రముగాను ఆహారపదార్థములు పంపవలెనని అన్నిపక్షములవారును ప్రభుత్వమువారిని కోరగలరు.

జర్మనీలోతీవ్రమైన అల్లరులు

ఇంకా పలుచోట్ల ఉపద్రవపరిస్థితులు

స్టాక్‌హోం, నవంబరు 2:—

జర్మనీలో పలుచోట్ల తీవ్రమైన అల్లరులు జరిగెనని బర్లినులో ఉపద్రవ పరిస్థితి ప్రకటింపబడెననియు స్వెంస్కాడాగ్ బ్లాడెట్ పత్రిక మాల్మోవిలేఖరి తెలిపెను. జర్మనీనుండి డెన్మార్కు మీదుగా యీవాళ యిక్కడికి వచ్చిన ప్రయాణికులు కూడా ఆ వార్తలను రూఢిపరుస్తున్నారు. ఒక బర్లినులోనే గాక యింకా 40 పట్టణాలలో ఎమర్జెన్సీ పరిస్థితిని ప్రకటించి యున్నట్లు వారు దెలుపుచున్నారు. (రాయిటరు)

కాకినాడ విద్యార్థుల విజ్ఞానసభ

అధికారులచేనిషేధింపబడెను

కాకినాడ, నవంబరు 1:—

సెప్టెంబరు 30, 31 తేదీలలో జరుగవలసిన కాకినాడ విద్యార్థుల విజ్ఞానసభను జిల్లా మేజస్ట్రేటుగారు నిషేధించిరి.

జాతీయైక్యవారము కమ్యూనిస్టుపార్టీవారు యీ రోజునుంచి జరుపుచున్నారు. సభలు జరపటానికి వీలులేనందున యింటింటికి తిరిగి ప్రచారంచేస్తూ, అట్టలమీద "ఆహారసమస్యాపరిష్కారానికి, జాతీయరక్షణకి ఐక్యత అవసరం కాబట్టి జాతీయనాయకులను వెంటనే విడుదల చెయ్యాలి"ని వ్రాసిరి. జాతీయనాయకుల విడుదల చెయ్యాలని వ్రాయబడిన అట్టను పోలీసువారు తీసికొని పోయిరి.

కావలెను

ఆయిల్ ఎక్స్‌పెల్లర్ డ్రైవర్లు కావలెను. అనుభవము, కావలసిన జీతము తెలియపరచుచు, యోగ్యతా పత్రములతో తమ అడ్రసుతో వ్రాసికొనుడు. మెట్టూరు కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషను లిమిటెడ్, మెట్టూరు డాం (సేలం జిల్లా).

WANTED

ONE B. A. OR B. Sc., L. T. Assistant with Physics main and one Geography L. T. Assistant with History in B. A. and Geography training in L. T. Class. Scale of pay Rs. 65-5/2-100. Post is temporary for the present. Apply to Commissioner before 10—11—1943. The candidates should send a registration fee of Re. 1/- by M. O. along with the applications.

Adoni Municipal Office, 27th Oct. 1943. | (Sd.) Md. MEHDI HASAN, Commissioner.

అమ్మకము

ఆయిల్ యెక్స్‌పెల్లర్లు, రైస్‌హల్లర్ స్క్రీనులు, కత్తులు (knives), బ్లేడులు వగైరా అన్నిరకాల అసలు విడిభాగములను మాకు వ్రాసి తెలిసికొనుడు. హిందూస్థాన్ ట్రేడింగ్ కంపెనీ, 34, రబ్బానిరోడ్డు, లాహోరు.

ఫ్యాక్టరీ అమ్మకము

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా పెదమక్కెనపాడు గ్రామంలో శ్రీ కంఠ కామాక్షి గ్రౌండునట్ ఫ్యాక్టరీ అనే పేరుగల రెండు యకరములుగల విస్తీర్ణములో అలి 97 లు పాడుగు అలి48 లు వెడల్పుగల యునపగ్గర్చు టిన్ రేకులతో కట్టబడి బిల్డింగుయున్నూ, యిందులో కూర్చల్ పోర్టబుల్ 10 × 12హార్సుపవరుగల ఇంజను బాయిలర్ యున్నూ, యిందుకు సంబంధించిన డిక్రీట్ కేటర్లు 2, పప్పుజల్లెడ, పంకె వగయిరాలు గల ఫ్యాక్టరీని 15-11-43 తేదీలోగా అమ్మదలచినాము. గనుక కావలసినవారు యీ దినుక అడ్రసును కొట్టువారి వద్దకువచ్చి వివరములు తెలుసుకోవలెను. మద్ది అప్పారావు, మద్ది పానకాలు, మర్చంట్సు, ఏలూరుబజారు, గుంటూరు. 26-10-43

వేలం అమ్మకము

ఎం. ఎలయపెరుమాళ్ నాయకర్ ఇన్సాల్వెన్సీ.

ఐ. పి. నెం. 46 ఆఫ్ 1942.

అడుమానమునకు లోబడి, యిన్‌సాల్వెంటు తాలూకు దిగువ ఆస్తుల మేనర్సు మూర్తి అండ్ కో., అక్షనర్లు వారిచే ది. 1943 సం. నవంబరు 17 వ తేదీ బుధవారం సా॥ గం॥ 3 లకు మద్రాసు హైకోర్టులో అఫీషియల్ అసైనీ వారి ఛేంబర్సువద్ద యేలము వేయబడును.

1. మద్రాసు జార్జిటౌనునందలి నెం. 30 పెరియన్న మొదలి వీధి, ఇల్లు స్థలము. 2 మద్రాసు, జార్జిటౌను, నెం.280 మిస్ట్రీవీధి ఇల్లు స్థలము. 2. ఎ. మద్రాసు, జార్జిటౌను నెం. 1/1, మరియుతులేన్, ఇల్లుస్థలము. 3 మద్రాసు, కొండితోపు, నెం.60, కన్నయ్య నాయుడువీధి, ఇల్లు స్థలము. 4. మద్రాసు, కొండితోపు, నెం. 85, పెద్దునాయకన్ వీధి ఇల్లు స్థలము.

మిగతా వివరములు, అక్షనర్లు, నెం. 5, కంబుచెట్టివీధి, జి.టి. మద్రాసునుండి తెలిసికొనవచ్చును.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, అధిరజాలను అమ్మి నెలకు రు. 800/-లు గడించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులే రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాల జాంపిలుగా పంపబడును. క్యాటలాగు పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd., P. B. 240, Lahore.

మలోలినా

మలేరియా, కాలజ్వరాలు అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుష్ఫలితములు కలుగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను త్వరలో పారగొట్టును. మలేరియాజ్వరపీడితులను గర్భిణీస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES. Post Box No. 12210 Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లిక్వర్టిన్ కంపెనీ, (2) ఏలూరు, పశ్చిమగోదావరిజిల్లా.

విశాఖపట్నమునకు న్యూస్ వెండరు కావాలి

విశాఖపట్నము నగరములో మా పత్రికలను వారిస్వంతబాధ్యతపై అమ్ముటకు న్యూస్ వెండరు కావాలి. స్థానికముగా మంచి పలుకుబడి, పత్రికావ్యాపారములో అనుభవము కల్గి రూ 500/- లు ధరావతు చెల్లించగలవారు దరఖాస్తులు పంపగోరెదము.

* * *

ఈ దినుక తెల్పిన రెండు స్థలములలోను మా పత్రికలను వారి స్వంతబాధ్యతపై నిర్ణయించుటకు న్యూస్ వెండర్లు కావాలి. స్థానికముగా మంచి పలుకుబడి కల్గి రూ. 150/- ధరావతు చెల్లించగలవారు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

గూడూరు (నెల్లూరుజిల్లా)
గణపవరము (వ॥ గోదావరి)

* * *

చల్లపల్లి, అవనిగడ్డలలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీపత్రికలను వారి స్వంతబాధ్యతపై అమ్ముటకు శ్రీ ముంజులూరి సత్యనారాయణమూర్తిగారిస్థానే చల్లపల్లిలో వుండే గిరి అండ్ కంపెనీవారిని 2-11-43 నుండి మా న్యూస్ వెండర్లుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

గంటలపంచాంగం

స్వభాను సం॥ కార్తీక శు॥ సప్తమి 1943 నం॥నవంబరు 4 గురువారం

సూ॥స రా 10-55 ఉ పా రా 7-35 వర్జ్యం రా 11-19 ల 12-48 కు.

శు॥ అష్టమి నవంబరు 5 శుక్రవారం

సూ॥ అష్ట రా 8 33 శ్రవ సా 5-56 వర్జ్యం రా 9 40 ల 11-9 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక శు॥ షష్ఠి బుధవారము

యువజనసభలపై దాడి

ఆంధ్ర జిల్లాలలో నిటీవల నచటచట జరుగుచున్న జాతీయ యువజన సమావేశములయెడల కొందరు జిల్లా అధికారు లవలంబించుచున్న వైఖరి చాల ఆందోళన గల్గించుచున్నది. భారత ప్రజాజీవితమును స్పృశించుచున్న సంకుచిత విభేదముల తొలగించి ప్రజలలో జాతీయ భావమును పెంపొందించుకొనుటకీ యువజన సంఘములు పనిచేయుచున్న వను విషయము దెలియనివా రుండరు. ఎమెరీ మంత్రివంటి గడ్డకట్టిన ఆంగ్ల సామ్రాజ్యవాది కూడ భారతీయులలో జాతీయైక్యత తగినంత గాఢము లేదని పల్కుచు, భారతీయులకు నేడే స్వాతంత్ర్య మొసగుట కదియొక్కటే ప్రబలమగు నాటంకముగ నుండెనని దెలుపుచుండెను. భారతీయులు తమ సంకుచిత విభేదముల వదలి భారత శ్రేయస్సునే ప్రథమలక్ష్యముగ నిడుకొనవలెనని హితవొసగుచు "ఇండియా ఫస్టు" అను సినాదమును ప్రతిపాదించెను. కనుక, ఆ లక్ష్యముకొరకే కృషి సల్పుచున్న జాతీయయువజన సభలనుచూచి అధికారులు బెదరిపోవలసిన దెద్దియును లేదు. అయినను గత వారాంతమున పామర్రు నందు జరుగవలసిన జాతీయ యువజన సమావేశమును కృష్ణాజిల్లా మేజస్ట్రేటు నిషేధించెనని దెలియుచున్నది. ఆ జిల్లాయందు మరికొన్ని చోట్ల గూడ యువజనసభ లిట్టి యుత్తరువులకే గురిచేయబడెను. కాకినాడయందలి అధికారులు, విద్యార్థుల విజ్ఞానసభను గూడ నిషేధించి, కృష్ణాజిల్లా అధికారుల చర్యల గూడ తలదన్నిరి.

ఇట్టి నిషేధములకు మాకు దెలిసినంతవర కెట్టి కారణమును గనుపింపదు. డిఫెన్సు నిబంధనల కింద నిషేధించుచుంటిమని దప్ప, అధికారులైనను, కారణముల దెలుపలేదు. ఈ నిబంధనల క్రింద అధికారములను, దేశరక్షణ కవసరమగు పరిస్థితులయందు మాత్రమే ఉపయోగింపబడవలె నని న్యాయస్థానములు గూడ నిర్ణయించెను. అట్టి నిబంధనల పురస్కరించుకొని ఈ సభల నిషేధించుట జూడ భారతీయుల యందు జాతీయ భావమును, ఐక్యతను బెంపొందించుటయు, జాతీయనాయకుల విడుదల గావించి రాజకీయ ప్రతిష్టంభనను తొలగింపవలెనని గోరుటయు దేశరక్షణకు భంగకరమని ఈ యధికారులు దలంచుచున్నటు లున్నది. లేనిచో, ఇతర చట్టము లెన్నియో యుండ, దేశరక్షణ చట్టముక్రిందనే ఇట్టిచర్య గైకొన నిశ్చయించి యుండరు.

"ఈ నిషేధాజ్ఞ"ల వలన అధికారులు నాగరక పరిపాలనకు ప్రథమ లక్షణమగు సభాస్వాతంత్ర్యమును, వాక్స్వాతంత్ర్యమును పూర్తిగ అరికట్టుచున్నారు. సంగ్రామ పరిస్థితులలో ప్రజాస్వత్వములకు కొంత నిగ్రహముండవలెనను విషయము నిజమే. కాని అట్టి నిగ్రహము పేరిట, అధికారవర్గము ప్రాథమిక పౌరస్వత్వములను, పూర్తిగ త్రుంచివేసి ప్రజాహిత జీవితమును నిర్మూలింపరాదు. ఈ రాష్ట్రము నజిల్లా అధికారుల చర్యలవలన అట్టి ప్రమాదము సంభవింపకుండ అన్నిపక్షముల ప్రజానాయకులును వెంటనే హెచ్చరిక చెందుటవసరము. రాష్ట్రీయ ప్రభుత్వము గూడ, అత్యవసరమైన సందర్భములలో దప్ప, సభాస్వాతంత్ర్యమును 'నిషేధా'యుధమును ప్రయోగింపరాదని అధికారుల మందలించవలసియున్నది.

అర్థంలేని విచక్షణ

కంట్రోలు వెలలకు క్వైనామందును నప్పయిచేయు విషయమున భారతీయవైద్య పట్టభద్రుల యెడల జరుగుచున్న విచక్షణను గురించి మేమిదివరకు విమర్శించి యుంటిమి. రాష్ట్రీయ ప్రభుత్వమువారి సందర్భమున నిపుడు కొత్తగ కొన్ని యుత్తరువుల గావించినటుల దెలియుచున్నది. గ్రామసీమలలో వైద్యవృత్తిని అనుసరించుచుండు భారతీయ వైద్యపట్టభద్రులకు, ప్రభుత్వమునుండి క్వైనానుకొనుటకునువిక్రయించుటకును లైసెన్సుల నొసగవచ్చునని అందు అంగీకరించిరి. కాని ఇందుకుగాను, అట్టి వ్యక్తి క్వైనాను విక్రయించుట కర్హుడనియు, అతనికి లైసెన్సు నొసగుట గ్రామప్రజల కుపయోగించు ననియు జిల్లా వైద్యాధికారి సిఫార్సు చేసినవారికి మాత్రమే ఇట్టి లైసెన్సు లొసగవచ్చు నని గూడ పత్రము పునః సూచింపబడెను. ఈ పరతు ఒక్క భారతీయవైద్య పట్టభద్రులకే గాక, లైసెన్సుగోరు ఇతర వ్యక్తులకు గూడ వర్తించు ననియే తమ్మదము. కనుక నీ కొత్త యుత్తరువువలన, భారతీయ వైద్యపట్టభద్రులకును, తద్వారా ప్రజాబాహుళ్యమునకును జరిగిన అన్యాయము కొంతవరకు తగ్గును.

కాసనోవాను అమెరికన్ సైన్యం ఆక్రమించెను

వెనాఫ్రోను మిత్రసేనలు సమీపించెను

అల్జీర్సు, నవంబరు 2:—

అమెరికను పంచమసైన్యం కాసనోవారు ఆక్రమించెను.

రోమునగరమునకు దినుకను దక్షిణంగా జర్మనుసేనాను లొక కట్టుదిట్టమైన దుర్గశ్రేణి ఏర్పాటుచేసి అచట జర్మనుసేనను కాపుచేసియుంచిరి. వెనాఫ్రోవద్దజర్మనసైన్యం చాలా బందోబస్తులతో మకాము చేసియున్నది. కాసానోవా అను పర్వతగ్రామమును అమెరికనుసైన్యంలో చేరిన బ్రిటిషుయోధుల కొల్చలను ఆక్రమించుటవల్ల వెనాఫ్రోపట్టణ మిప్పుడు మిత్రసేనలకు ఫిరంగిబాటుదూరములో నున్నది. మాసికో పర్వతప్రాంతమును అమెరికనుసేన ఆక్రమించినపిమ్మట కాపనోవాగ్రామమును పట్టుకొనగల్దెను. రోమునగరమునకు యీ అక్షియనుపర్వతముల గుండా పోయెడి మార్గము కూడా కొంతభాగం మిత్రసేనకు వశమైనది. ఇందువల్ల ఎసుబనున్న జర్మనుసేన గారిగ్లానో నదీతీరప్రాంతంలో నిర్భయంగా ఇక ఉండజాలదు. గారిగ్లియానోనది తాలూకు ఉపనదులు రోమునగరంవరకు ప్రవహించుచున్నవి. వించియాటరో - ఇసెర్నియా లోయప్రాంతంలోను, వాల్టర్నో లోయప్రాంతంలోను మిత్రసేనధాటికి జర్మనుల నిలువనేనంతగా ఆ రెండు లోయలున్ను మిత్రసేనలచే ఆవరింపబడుచున్నవి. బ్రిటిషు సేనలు చాలా ఎత్తైన ప్రదేశములను ఆక్రమించెను. టియానోనుంచి విస్తరించుచున్న మిత్రసేనలకు ఆ ప్రాంతంయావత్తు అనగా మాసికోపర్వతమునకు యీశాన్యంగా ఉన్న భాగమంతయును మిత్రసేనల ఆధీనములోనికి వచ్చుచున్నది.

కాంటలూపో బ్రిటిషు అష్టమసైన్య వశమైనది

కొంటలూపో అను పర్వతప్రాంత గ్రామమును బ్రిటిషు అష్టమసైన్యం ఆక్రమించెను. ముందట బ్రిటిషుసైనికులు వేయి ఫిరంగుండ్లు కాల్చిరి. జర్మనులు అటుపిమ్మట ఆ పర్వతగ్రామమును ఖాళీచేసి వెనుకకు పారిపోయిరి. శత్రుసైనికులతో పోరాటం లేకుండానే నేటి సాయంకాలం బ్రిటిషు సైనికులు కొంటలూపోగ్రామమును ఆక్రమించిరి. జర్మనులు ఎదిరించి పోరాడుండినట్లయితే, చాలా ఘోరమైన యుద్ధం ఇచట జరిగియుండేది. ఆ కొండనుండి జర్మనులు అగ్నివర్షం కురిపించుండవచ్చు. కొంటలూపోనుంచి సెసెడ్రీకు 15 మైళ్లు రహదారి కలదు. ఆ రహదారి వశపరచుకొనుటకై బ్రిటిషుసేన పోరాడుచున్నది. 24 గంటలలో బ్రిటిష్ అష్టమసైన్యం 10 మైళ్లు ముందుకు పోగల్దెను.

జరుగవలసిన పురోగమనం

టియానోకు వాయవ్యంగా 7 మైళ్ళు ముందుకు పోయి బ్రిటిషుసైనికులు మాంట్రోను అను పర్వతమును ఆక్రమించవలసియున్నది. అప్పుడు రోమునగరమునకు పోయెడిరహస్తాను చేరుటకు చాలా ముఖ్యమైన ముందంజవేసినట్లగును. టియానోప్రాంతంలో వేయిమంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుకొనబడిరి. ఈప్రాంతంలో జర్మనులు వేగంగా వెనుకకు పారిపోవుచున్నారు.

అమెరికను పంచమసైన్యము 9 మైళ్లు ఇంకను ప్రమాదకరమైన పర్వతప్రాంతములో ముందుకు పోవలెను. 4,650 అడుగుల ఎత్తుగల ఈ ఎత్తయిన పర్వతప్రాంతంనుంచి అప్పుడు ఇంకా 3 మైళ్లు ముందుకు పోతే సముద్రమట్టమునకు 650 అడుగుల ఎత్తున మాత్రమే ఉన్న సమతల ప్రదేశానికి అమెరికనుసైన్యం చేరగల్దును. అదియే ఇసెర్నియా సెనాఫ్రో నగరముల మధ్యనున్నప్రాంతంలో ఈ ఎత్తయిన కొండలలో నూటియైన మార్గములు లేవు. కొండలమట్టు ప్రదక్షిణములు చేయుచు పోయెడిబాటలు కలవు.

రెండుమైళ్లదూరంలో ఉన్న గ్రామం చేరుటకు కొండలచుట్టు తిరుగుచు 4 మైళ్లు నడువవలెను.

టిగ్రోనదివద్ద యుద్ధం

టిగ్రోనదివద్ద బ్రిటిషు అష్టమసైన్యాన్ని జర్మనుసేనలకన్నూ తీవ్రమైన ఫిరంగి యుద్ధం జరిగినది. జర్మనుసేన ఇచట చాలా అసహాయస్థితిలో ఉంది. 15 మంది జర్మన అశ్వికులు నేడు నదిని దాటి 20 మైళ్లు ముందుకువచ్చిరి. వారు గుర్రములనుదిగి తమ మరఫిరంగులను బిగించుకొనుచుండగా మిత్రసేనలు వారిపై ఫిరంగులను కాల్చెను. జర్మనులు పారిపోయిరి.

ఫ్రెంచి స్వాతంత్ర్య కమిటీసభ

ఉత్తరాఫ్రికా, నవంబరు 2:—

ఫ్రెంచిస్వాతంత్ర్యకమిటీసభ మంగళవారంనాడు సుమారు 4 గంటలసేపు డిగాలే సేనాని అధ్యక్షతక్రింద జరిగెను. ఇటాలియను రంగానికి పెల్లిన జిరోసేనాని తెలిపే నివేదికను వినుటకు యీ సభ జరిగెను.

మాస్కో నిర్ణయాల పూర్తి వివరాలు తమకు తెలియవచ్చేవరకు వాటి విషయమై వా రెట్టినిర్ణయము కోయకుండుటకు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ప్రపంచ సమాఖ్య: స్వతంత్ర భారతవైఖరి

సర్ ఏ. రామస్వామి మొదలియారు సంభాషణ

లండను, నవంబరు 2:—

"అంతర్జాతీయ సమాఖ్యయందు లేదా ప్రపంచదేశాలన్నింటి సమష్టిసంస్థయందు స్వతంత్రంగాను, యితరులతో కలసి పాలియు చేరియుండుటకు ఇండియా యిష్టపడును." అని సర్ ఎ. రామస్వామి మొదలియారుగారు బి. బి. సి. (రేడియో) కొండబేబిలు సర్చయు దుపన్యసించుచు నేడు తెలిపిరి.

వైకంట్టీడుగారికి బదులుగా సర్ రామస్వామిగారిట్లు తెలిపిరి. అట్లా యితర దేశాలతో చేరడం త్యాగం అనిపించుకోదు సమానహక్కులతో యితర దేశాలతో సమానమరతులపై ప్రపంచసంస్థయందు తోడ్పడుటయగును. భారతీయాభిప్రాయం మారుచున్నది. పంథాలు గూడ నిరంకుశపరిపాలనాధికారాలు గలవను ప్రాచీనాభిప్రాయాలు విడచుచున్నవి. స్వతంత్ర రాజ్యంగానే యుండి అవసరము వచ్చినపుడు యితర దేశాలన్నింటితో బాటే తమ నిర్ణయాలను సమష్టిసంస్థ నిర్ణయాలకు లోబడుచువలసియుండు పట్టి స్థితికి భారతీయు లంగీకరించుదురు.

యూరోపులో దురాక్రమణను అణచుటకు యిదివర కనేకసారులు భారతీయ సేనలు తోడ్పడినవని హెయిలీ ప్రభువుగారి బదులుగ చెప్పిరి. 1878 లో మాల్టాకు భారతీయ సేనలు వెళ్లగానే రష్యా దురాక్రమణ ఉద్దేశం వదలుకొనెనని బీకన్స్‌ఫీల్డు ప్రధాని వ్రాసియుండెను. గత యుద్ధంలో ఇండియా చేసిన సహాయం సువిదితం. ఇపుడు ఇండియాకు ఏ వైపునుండి యుద్ధం సమస్యరాకముందే యితర దేశాలతోపాటు అంతర్జాతీయ శాంతి స్వాతంత్ర్యములు కాపాడుటకు సైన్యాలను ఇండియా పంపెననిరి.

అంతర్జాతీయసంస్థయందు స్వతంత్ర సభ్యురాలుగ చేరు విషయ మటుండ బ్రిటిషుసామ్రాజ్యంలో యితర దేశాలవలె అన్యోన్య సహకారానికి ఇండియా ఒప్పందుందా యని వైకంట్టీడుగా రడిగిరి.

"ఇండియాలో రెండు అభిప్రాయాలవు. అంతర్జాతీయ శాంతిరక్షణకు యేర్పడు యేసమష్టి సంస్థయందైనను చేరి, యితరులతో బాటు తన శక్తికొలది సహాయంచేసి, తన శక్తిని మించిన శత్రువు లేదుర్కొన్నదో ఆ సంస్థయొక్క రక్షణసహాయం బడయగలదని ఒక అభిప్రాయం. రెండోది, ఆస్ట్రేలియా లేక కెనడాలవలె స్వపరిపాలన స్వాతంత్ర్యం అదే పోదా యిచ్చినచో బ్రిటిషుకామనుపెట్టునందే యుండి, అంతర్జాతీయసంస్థలో పాల్గొనవలెనను అభిప్రాయం

స్వాతంత్ర్యం యివ్వగానే ఇండియా తన్నార్థంకోసం కోర్కెలు కోరదనియు, యితర దేశాలన్నింటితోపాటు తనకు న్యాయంకావాలని కోరును. అట్టి అంతర్జాతీయ సంస్థ వివిధరాజ్యాలమధ్య న్యాయంగా వ్యవహారాలు పరిష్కరించుటకు, శాంతి కాపాడుటకు స్థాపింపబడినదను నమ్మకంతో చేరవలెనియు, హెయిలీ ప్రభువుకి జబాబు తెలిపిరి.

హెయిలీ:— ఇండియా ఆత్మరక్షణకారకే అంతర్జాతీయసంస్థలో చేరుతు నని కోరా దంటారా?

సర్ రామస్వామి:—అవును. ఇండియా అంత అసహాయమగు దేశం కాదు. ఆత్మరక్షణకోసమే అంతర్జాతీయసంస్థలో చేరదు. యుద్ధానంతరం మాకు సంపూర్ణస్వాతంత్ర్యమిస్తే ఇండియా తన్నుతాను రక్షించుకోగలదు. ఇపుడు సైన్యాలు చాల వృద్ధిపొందినవి, పరిశ్రమలు పెరుగుచున్నవి, యింకా పెరుగగలవు. కనుక యుద్ధానంతరం ఇండియా స్వయంగా రక్షించుకోగలదు. కాని ఇండియాయేకాదు యింకే దేశమయినా తన శక్తికి మించిన శత్రువు వచ్చినపుడు ఎట్లా రక్షించుకోగలదని ఆలోచిస్తున్నాను. అటువంటప్పుడు బలవత్తరమగు ప్రపంచసంస్థ ఒకటి ఉండాలి. అందులో ఇండియా చేరుటకు సిద్ధంగా నుండును.

అబాంస

హెయిలీ:— బ్రిటిషు రాజ్యాల మంత్రులలో చేరుటకు ఇండియా యిష్టపడునని చెప్పినపుడు మీరు ఇండియా అందరి తరఫున మాట్లాడుచున్నారా? అటువంటపుడు హింసాపద్ధతి నంగీకరింతురా? అప్రముఖులు కాని ఒకరెక అహింసకు బద్ధులు కదా?

సర్ రామస్వామి:—అవును. ఇండియా యితరుల రక్షణకు, వారితోపాటు తమ రక్షణకు చురుకుగ పనిచేయును. భారతీయులలో అధికసంఖ్యాకులు స్వతంత్రమతులుగాని అంతర్జాతీయవిషయాలుగాని అహింసాపద్ధతులవలన సక్కబడగల వని నమ్మటలేదు. నా దేశీయులు అత్యధిక సంఖ్యాకులుస్థియీ విషయమునందు నాతో ఏకీభవింతురని నేనునమ్ముచున్నాను.

మదరాసు ఎ. ఆర్. పి. శిబ్బంది 1 వ తేదీరాత్రి అన్నిప్రాంతములందు తిణిలీలు చేసి దీపాలనియమాలు తప్పిన 140 మందిపై కేసులు పెట్టిరి.

బ్రిటను టర్కీ విదేశాంగ మంత్రుల సమావేశం

కైరోలో జరుగును

లండను, నవంబరు 2:—

బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు టర్కీ విదేశాంగమంత్రి యం. మెనెమెన్సియోగ్లుగారు కైరోలో కలుసుకోగలరని తెలుస్తున్నది. ఈడెనుగారి ఆహ్వానమై యీ సభ ఏర్పాటు చేయబడెను. ఈ సభ మాస్కో సమావేశానికి ప్రత్యక్ష పర్యవసానం. ఈడెనుగారు మిత్రదేశమగు టర్కీ కు మాస్కో సంభాషణల ప్రాముఖ్యత అంతరార్థమును వివరింప ఉద్దేశించుట సహజము.

బ్రిటిషు విదేశాంగమంత్రిని కలుసుకొనుటకు టర్కీ విదేశాంగమంత్రి యం. మెనెమెన్సియోగ్లుగారు టర్కీలోని బ్రిటిషు రాయబారి సర్ నాథెబుల్ హ్యూగెసన్ గారు యీ నాళ అంకారానుండి కైరోకు పయనమైరి.

బ్రిటనుపట్ల టర్కీ సానుభూతి ప్రకటన

అంకారా, నవంబరు 2:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు:—

నాగరకత, దయాపూర్వము యీ యుద్ధమున జయమొందాలని తమ యభీష్టమంటూ అధ్యక్షుడు యినూనూగారు నిన్న టర్కీ అసెంబ్లీలో ఒక ప్రకటన చేసినపుడు ఆ సభ లో హర్షధ్వనియుండెను మిత్రదేశాల రాయబారులు కరతాళధ్వనుల వేస్తూ తమసంతోషం తెలిపిరి. అపుడు వారిఎదుట కూర్చొనియుండిన జర్మను రాయబారి వాన్ పేపెన్‌గారును 7 మంది అక్షరాజ్యాల రాయబారులును చలనంలేక స్థబ్దుగా నుండిరి. ఇటలీరాయబారి మిత్రదేశవారితోనే కూర్చొనియుండెను. ఇనూనుగారింకా ఈ రీతిగా చెప్పెను. ఆయాజాతుల స్వాతంత్ర్యములను రక్షించే నాగరకతను బలపరచుట మాయభీష్టమైయున్నది అధికారవ్యామోహంతో యీ యుద్ధమును ప్రారంభించిన రాజ్యాలను వారు ఖండించవపుడు సభ్యులు హర్షించిరి.

బ్రిటనుపట్ల టర్కీ కిగల సానుభూతి స్నేహభావమును ఏలాటి సందేహంలేదనూ ఈ ఉపన్యాసం విదితపరుస్తున్నది.

బోగెన్‌విల్లిలో మిత్రసేనలు

నాక్సుగారి ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 2:—

బోగన్‌విల్లిలో అమెరికనుసేనలు దిగుట యప్రతిహతముగా పూర్తిఅయిందని అమెరికా నౌకాకార్యదర్శి కలసలు నాక్సుగారి పత్రికాప్రతినిధుల సభలో చెప్పిరి. జపానియులు బహుశా ఏమరుపాటున నుండినందున వారికి ఆశ్చర్యము కలిగెను. విమానపతిఘటన కూడా వారొసగలేదు. కాపైన్యాలు దిగటానికి ముందు అమెరికను మానాలు పెద్దనావలు జపానురక్షణలనుండ్లజబ్బలతో ధ్వంసంచేసెను.

జపానుసైన్యాలు అమెరికను సేనలకు పతిఘటన నొసగనేమో యని నాక్సుగారు కూడా వైరతి పెనిఫికు సేవాని ఆడ్మిరల్ హాల్సెగారి వలెనే అభిప్రాయ పడినను, జపానుసేన ఎచ్చటనూ కన్పించలేదు.

బోగెన్‌విల్లివద్ద నౌకాయుద్ధం

దండయాత్ర చర్యలను అడ్డగించుటకు వచ్చిన జపాను యుద్ధనౌకలు తిరుగగొట్టబడెనని మాకార్డరు కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. ఒక నౌకాయుద్ధం సోమవారంరాత్రి జరిగెను. జపానుక్రూయిజర్లు డిస్ట్రాయర్లు తుదకు ఉపసంహరించవలసి వచ్చెను. జపాను జలవిమానాలు మిత్రనావలపై కొంత దెబ్బతీసి స్వల్పనష్టం కలిగించెను.

ప్రేమరీ, ఛాయిసెల్ దీవులలో దిగిన మిత్రదళాలు పురోగమిస్తూ శత్రువుకు విశేషనష్టం కలిగిస్తున్నవి.

జపాను రవాణానావ మునింపు

కెమింగ్ ఆవల ఒక 8 వేల టన్నుల జపాను రవాణానావను మిత్రబాంబర్లు ముంచెను. బుకాకు అవలగా మరొక పెద్ద నావ తగులపెట్టబడెను.

సాలమనులలో బోగెన్‌విల్లిలో ఒకవైపు సన్నువేసినుంటే మరొకవైపు మిత్రసేనలకు స్థావర మిపుడు కొరికియున్నందున జపానువారి ముఖ్యస్థావరమైన రబాలు యిపుడు అడకత్తెరలో దొరికినట్లు యున్నది. ఈ ప్రాంతములో జపానుబలము తగ్గి మిత్రబలము హెచ్చియున్నది.

గంజాంలో 10 కరువు చావులు

కటకం, నవంబరు 2:—

గంజాంజిల్లాలో శత్రుపురం, కుదళ్ళ, అస్కా, తాలూకాలయందు, 10 మంది, బలిమారుజిల్లాలో 10 మంది అక్టోబరు 31 వ తేదీతో అంతమయ్యే వారమునందు ఆకలిబాధచే చనిపోయిరి.

మదరాసు కేంద్రపరిశ్రమల మ్యూజియం కన కార్పొరేషను రూ 2000 చందా యిచ్చుటకు ప్రభుత్వంవారు ఆమోదించిరి.

వార్తావళి

రాజప్రతినిధి స్వయంగా కేంద్రశాసనసభలో మాట్లాడవలసినప్పుడు, కేంద్రశాసనసభలోనూ, స్టేటుకౌన్సిలులోనూ రాజప్రతినిధి సందేశాన్ని ఆ యా సభల అధ్యక్షులు చదివి వినిపిస్తారనీ తెలుస్తున్నది.

* * *

నవంబరు 4 వ తేది పంజాబు అసెంబ్లీ ఆహారసమస్యను చర్చించవచ్చును. నాటి సభకు హాజరవటానికి జైలు వెలుపలవుండే పంజాబు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ్యులు వెళ్ళియించారు.

* * *

అట్లాంటిక్ సంవత్సరంలో అమెరికావారు 8362 యుద్ధవిమానాలను తయారుచేసినట్లు యుద్ధనిర్మాణసంఘాధ్యక్షులు డోనాల్డ్ నెల్సను గారు ప్రకటించారు.

* * *

స్టాలిను గ్రాడు పునర్నిర్మాణవిధానం రూపొందుచేయబడింది. అందమయినవంతెనలు గృహాలతో నగరరక్షకులకు గొప్ప స్మారకచిహ్నం ఏర్పరచటానికి నల్వురు శిల్పనిపుణులు నియమించబడినారు.

* * *

'అమెరికన్ మాగజీన్' అనే అమెరికా నేలపు పత్రిక డిసెంబరు సంచికకు మేడం చాంగ్‌కైషేకుపతి ఒక కథానికను వ్రాయుచున్నది. ఈమె చిన్నకథ వ్రాయటానికిదే మొదలు. ఈ కథ పేరు 'ఛాంగ్ చో భార్య.'

* * *

ప్రస్తుత సింధుమంత్రివర్గంలో లోగడ లార్డ్ మౌంటరీ శౌర్యదర్శి గావుండిన సయ్యద్ మహమ్మదాలీషా గారు ముస్లింలీగునుంచి రాజీనామా పెట్టినట్లు తెలుస్తున్నది. లీగును స్థాపించిపెట్టిన సింధుశాసనసభ్యులలో వీరు కూడవారు.

* * *

సింధురాష్ట్ర ముస్లింలీగు సభ్యులు ఆలీ మహమ్మద్ ఖోరోగారు ముస్లింలీగు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

అసెంబ్లీ సభ్యులు సర్దారు జాన్ జాన్ మహమ్మద్ ఖాన్‌గారు కూడా ముస్లింలీగు నుంచి తొలిగారు.

* * *

బెంగాలులో నజీముద్దీన్ మంత్రివర్గం గారింతవరకు 329 మంది సెక్యూరిటీ ఖైదీలను కదిలి వేసినట్లు అధికార ప్రకటన.

* * *

"శాసనోల్లంఘన ఖైదీలకేసులను పరిశీలన కేస్తూనేవున్నాము. 1942 ఆగస్టు మొదలు అరెస్టు చేయబడినవారిలో సగంమందిని వదలివేశాము" అని పంజాబుప్రధాని అసెంబ్లీలో ప్రకటించారు.

* * *

మాజీ సింధుప్రధాని అల్లాబక్షుగారిని హత్యచేసినట్లు ఆరోపింపబడిన కేసును ఇం. పి. కో. 302 శక్షనుక్రింద సెషన్సుకు అంపబడెను.

* * *

నవంబరు 26, 27, 28 తేదులలో బొంబాయిలో జరగబోవు పెంటాంగ్యులర్ క్రికెటు పందెంలో యూరోపియనుజట్టుతో పోటీ చేయటానికి హిందువులతరఫున ఈక్రిందివారిని నొక్కబడిరి.

వి. యం. మర్చెంటు, యల్. అమర్‌నాథ్, సోహనీ, సి. యస్. నాయుడు, యస్. యస్. బెనర్జీ, వినూమన్‌కాడ్, అధికారి, సరవాటే, కిషెన్‌చంద్, కె. యం. రాసికర్, యం. కె. మంత్రి.

* * *

స్కాండినేవియా దేశంలో ప్రభుత్వ ముస్లిమ్యులు కొక మసీదు గ్లాస్గోపట్నంలో నిర్మించబడబోతున్నది. లండనులో నున్న ముస్లింసంఘంవారిందుకుగాను రు. 90,000 మంజూరు చేశారు.

* * *

రష్యాలోను, ఇటలీలోను మిత్రరాజ్యాల వారు పురోగమిస్తూ, జయిస్తున్న కొద్దీ జర్మనీలో నిరాశాపరులైన వారసేకమంది పురితీయబడుతున్నారట. అట్టివారిలో మేయరులు, ప్రభుత్వోద్య

బందరుపురపాలకసంఘం

చైర్మన్ ఎన్నిక వాయిదా

బందరు, అక్టోబరు 30:—

బందరు మునిసిపల్ కౌన్సిలుకు చైర్మనును ఎన్నుకొనుటకు నిన్న సాయంకాలము కౌన్సిలుసభ వైసు చైర్మన్‌గాలైన శ్రీ వి. యం. భీమరాజుగారి అధ్యక్షతను జరిగెను. ప్రథమమున అధ్యక్షులు చైర్మను ఎన్నిక చాలాకాలమువరకు జరుగలేదు, గాన వెంటనే జరుపవలెనని ప్రభుత్వము వారు ఉత్తర్వు పంపిరనియు, అందుపై నిన్నటి కౌన్సిలుమీటింగు పిలువబడెననియు, ఈ మీటింగుకు కౌన్సిలర్లకు నోటీసు తక్కువై అందరికీ అందకయుండుటచేత 14 గురు కౌన్సిలర్లు 29 వ తేదీ ఉదయము కౌన్సిలు మీటింగు నందు చైర్మన్ ఎన్నిక 10-11-43 వ తేదీ తరువాతవరకు వాయిదావేయుటకు తీర్మానించుటకు కౌన్సిలుమీటింగును పిలువవలెనని వైస్ చైర్మన్ గారికి నోటీసునిచ్చిరనియు అందుపై ఈ విషయము లన్నింటిని సమగ్రముగా ప్రభుత్వమునకు తెలుపబడగానిన్నటి రోజున ప్రభుత్వముపక్షమునుండి తనకు జవాబు వచ్చినదనియు చెప్పి, ప్రభుత్వము వారు పంపిన జవాబును చదివిరి.

నిన్నటి ఉదయమున జరుపాలన్న మీటింగు, అందు జరుపబోవు తీర్మానము చట్టవిరుద్ధమనియు, అట్లు జరుగు మీటింగు ప్రతిపాదనల పర్యవసానము ప్రభుత్వము విచారించవలసియున్నదనియు జవాబు లేనన్నడి

దీనిపై డా॥ కె. నరసింహారావునాయుడుగారు అజ్జరక్ మెంటు తీర్మానమును ప్రతిపాదించగా శ్రీ యల్లంరాజు వెంకట్రావుగారు దానిని బలపర్చిరి. 11-11-43 తేదీన 2,14 వార్డులలోని ఉప ఎన్నికల ఫలితములు ప్రచురింపబడుగాన, ఈరోజున జరుపుటకు ఏర్పడిన చైర్మన్ ఎన్నిక ఈనాడు వాయిదావేయవలెనన్న తీర్మానముమీద రావుబహద్దూరు పి. జానకిరామయ్యనాయుడుగారు చైర్మన్ ఎన్నిక వాయిదావేయుట ప్రభుత్వఉత్తర్వు ఆర్డరుకు వ్యతిరేకమగుటయే గాక, దాని ఉల్లంఘించుట యగును గాన అజ్జరన్ మెంటుప్రతిపాదన సరియైనది గాదని పాయింటు ఆఫ్ ఆర్డరును ప్రతిపాదించిరి. దానిని చైర్మన్ గారు త్రోసిపుచ్చిరి. శ్రీ పి. వి. నారాయణ, పి. శోభనాద్రిగార్లు అజ్జరన్ మెంటు తీర్మానమును ప్రతిఘటించిరి తీర్మానమును ఓటుకు పెట్టగా కౌన్సిలుకు హాజరైన 28 మందిలో తీర్మానమునకు 20 మంది అనుకూలురు. 7 గురు వ్యతిరేకులు అని తేలినది. తీర్మానము నెగ్గినందున చైర్మన్ ఎన్నిక వాయిదా వేయబడెనని అధ్యక్షులు చెప్పి సభముగింపు చేసిరి.

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల యెరుపును తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

"కండ్లుకొప్పిగా నున్నప్పుడు 'ఫ్రుటికో' ఐడ్రాప్సు ఉత్తమమైన ఔషధము"

డాక్టర్ పి. ఎస్. ఐ. తిరువేంద్రము పిహెచ్.డి. 2-7-0 పోస్టేజి ఉచితం.

పో. బా. 543, బొంబాయి.

సోల్ యిండియా యేజంట్లు:

బ్రైట్‌సన్ అండ్ కో., పో. బా. 1212, మద్రాసు.

పండిత నోరిశామశాస్త్రుల వారి.

క్షీరవర్ధని

తల్లిపాలనువృద్ధిచేయును. అన్నకోట్లదొరుకును

ఆయుర్వేద నిలయము, బెజవాడ.

చిల్లర దాచినందుకు ఆరునెలల శిక్ష

కాకినాడకేసులో తీర్పు

(మా విలేకరులవద్దనుండి)

కాకినాడ, అక్టోబరు 30:—

నేడు కాకినాడ సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు జనాబ్ మహమ్మద్ మొహిద్దీన్ ఖాన్‌సాహెబ్ బహద్దరు, డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సుక్రింద కాకినాడ వెండి వ్యాపారస్థుడు శ్రీ మట్టపలి సత్యనారాయణపై దేబడిన కేసులో తీర్పు చెప్పెను.

ముద్దాయివద్దను ఆయన సమాప్తశ్రీ కొరత్లా సుబ్బారావు వద్దను మొత్తము మూరు ఒకటి యొయ్యి రూపాయలు చిల్లరనాణెము లుంటినట్లును ఆ చిల్లర చెన్నపట్టణమునుండి తీసికొనిరాబడినట్లున అందుకల్ల డిఫెన్సుచట్టము క్రింద 90 (2) (ఇ) రూలు ప్రకారము నేరస్థులయిరనిర్ణయం. శ్రీ సత్యనారాయణ ఆరుమాసములు కఠినవరకము అనుభవించుటకును మరియు వెయ్యిరూపాయలు జుల్మానా చెల్లించుటకును జుల్మానా చెల్లింపని పక్షమున మరి మూడుమాసములు కఠినవరకము అనుభవించుటకును మరియు అయిదువందల రూపాయలు జుల్మానా చెల్లించుటకును లేదా మూడుమాసము లదనపు కఠిన కారాగారవాసము చేయుటకును శిక్ష విధింపబడెను. పిర్దిదరవద్ద పట్టుకొనబడిన చిల్లర సొమ్ము తయారు గవర్నమెంటుకు దఖలు పడుటకు ఉత్తరువు చేయబడెను.

పోలీసు 'ఇన్‌ఫార్మెంటు'కు శిక్ష

అక్షేపణీయ కరపత్రముల సృష్టించినందులకు

కాకినాడ, అక్టోబరు 30:—

డిఫెన్సుక్రింద రాజకీయ నడవడులను తెలియజెప్పుటకు నియోగింపబడినట్లు చెప్పబడిన కాలి ముత్యాలరావు అనే పోలీసు ఇన్‌ఫార్మెంటువద్ద దోషయుక్తమైన (ప్రిజ్యూడిషియల్) రిపోర్టులుండినట్లును వాటిని వ్యాప్తి చేయుచుండినట్లును డిఫెన్సు చట్టము 39, 38 రూల్సుక్రింద దేబడిన కేసునందు కాకినాడ సబుడివిజనల్ మేజిస్ట్రేటు ముద్దాయి నేరస్థుడని నిరూపపరచి రెండు కొంటి క్రింద ఒక్కొక సంవత్సరము కఠిన కారాగారవాస మనుభవించుటకును రెండు శిక్షలును యేకకాలమందు అనుభవించుటకును ఆయనకు శిక్ష విధించెను. కాకినాడలో నాకరపడెన యడ్లపల్లి వెంకటరత్నంగారి పాపులో ఒక కూలివానిద్వారా డిఫెన్సు చట్టాక్రిందవచ్చే దోషయుక్తగిపోస్టులు ఈ ముద్దాయి పడవేయించినట్లు చెప్పబడెను. ఎట్టి రిపోర్టు యడ్లపల్లి వెంకటరత్నంగారి పాపులో దొరకుటచేత ఆయనను గత ఏప్రిలు నెలలో అరెస్టుచేసిరి. కాని ఆయనకు దోషము కౌదనియు ఆ దోషయుక్తపుపని ఈ ముద్దాయి ముత్యాలరావువల్ల జరిగినదనియు జాయిషీ రావడంచేత వెంకటరత్నంగారిని దరిమిలాను విడుదలచేసిరి.

శ్రీ రామకృష్ణసేవాసమితి

రాజమహేంద్రవరం, అక్టోబరు 31:—

పై సమితివారి యాజమాన్యమున శ్రీ స్వామి చిద్భవానందస్వాములవారు 57 గీతా ఉపన్యాసముల నిచ్చిరి. నిన్నటితో ఉపన్యాసములు ముగిసెను. నేటి ఉదయము మెయిలులో శ్రీ స్వాములవారు విజయనగరం వెళ్లిరి.

శ్రీ॥ శ్రీ॥ డా॥ కె. ఎం. అగస్త్యగారు

ఏలూరు, అక్టోబరు 28:—

ఆంధ్రమెడికలు కాలేజి విశాఖపట్నమందు చాక్రియాలజీ అసిస్టెంటు ప్రొఫెసరుగానున్న డా॥ కమలనాథస్వామి అగస్త్యగారు ఎం. బి. బి. ఎస్. 22 వ తేదీ రాత్రి దనిపోయిరని తెలుపుటకు విచారముగ నున్నది. వీరి వయసు 29. (ఇ. బి.)

నవలలు-నాటకములు-కథలు-

నవలల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటకమనిన ఒకని జీవితమును నమస్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు చేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: 334 తంబుశెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

నవీ ఆఫీసు:-లిపింటోరోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్).

చౌకడిపోల మూసివేత

గుంటూరు పౌరుల సభ

(మా విలేకరులవద్దనుండి)

గుంటూరు, నవంబరు 1:—

నిన్న సాయంకాలము గాంధిపార్కులో శ్రీ మంచర్ల వెంకటప్పయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమై గుంటూరు పౌరులు యీక్రింది తీర్మానములు ఆమోదించిరి.

(1) ఖామనివారణ సంఘము కోర్కెమీద "కరువు పన్ను" వసూలుచేసి సంఘమునకు యిప్పటి వరకు యిచ్చిన కరర్తకులు తమ చెంతనే యుంచుకొనియుండుట శోచనీయమనియు, తక్షణమే అడబ్బు ఖామనివారణసంఘమునకు చేర్చవలె ననియు, లేనియెడల బీదజనులనుండి తప్పక ఆలజడి బయలుదేరుననియు హెచ్చరించిరి..

(2) ఆలా జమకట్టించక నిరాకరించే కర్తకులమీద మద్రాసు ప్రభుత్వమువారు చర్య పుచ్చుకొనవలెనని కోరిరి.

(3) చౌక "డిపోలు" సక్రమముగా జరుగుటకు వివిధప్రజాసంస్థలు తగినశ్రద్ధ తీసుకోవలెనని కోరిరి.

రాయలసీమ నిధి

బొంబై చందాలవివరం

రాయలసీమ సహాయనిధి బొంబాయి సంఘం కార్యదర్శి సి. నాగేశ్వరరావుగారు, అక్టోబరు 20 వరకు వచ్చిన చందాల వివరములను యిట్లు తెలుపుచున్నారు:—

శామల్దాసు గాంధిగారు వందేమాతరం కరపున రూ 40,000 లలో మొదటి వాయిదా 15,000, అమృతలాలు సేటు జన్మభూమి కరపున 10,000. దోరాబ్ తాతా ట్రస్టు 10,000. ఎస్. యం. వాడియా ధర్మములు 7,500 ది. బ. నారాయణరావు వి. రూ 8000. జయపూరు మెటలు ఇండస్ట్రీసు 1001. ఎస్. వి. కమాని 1001 శర్. హెచ్. కమాని 1001. కృష్ణడివోటీ 1001. కె. ఆర్. పి. ప్రొఫ్ 1001. డి సూర్యనారాయణగారి ద్వారా 1001. రమలాలు బోగిలాలు చిహాయి 500 లాలచందు హీరాచందు 500, స్నేహితబృందం 370, డబ్ల్యు. లెల్లి కంపెనీ 250, శ్రీ డార్సీ కంపెనీ 251, సునిలాలు నానావటి 200, వకలు పయానిధవనవాసులు 181, శ్రీరాం కంపెనీ 151, డి. రాజేశ్వరయ్యగారిద్వారా 124, కోటకు కంపెనీ 101, కె. ఎస్. రామచంద్రయ్యగారు 101, రా॥ సా॥ జి. ఎ. పి. స్వామి 101, చలసానికంపెనీ 101, ఎ. కుర్దు 100, గోవర్ధనదాసు చునిలాలుపారి 100. రా॥ ఎం. ఆర్. జయకరు 100, గౌ॥ గోవిందలాలు మోతీలాలు 100, వైకుంఠ మెహతా 100, లాజ్జి చార్లను 51, ఎస్. ఆర్. శేఖర్ 56, ఆర్. ఎన్. మెహత, ఎస్. బి. మెహత 51, ఎం. బి. దలాలు 51, ఎన్. సి. ఎన్ ఆచార్య 51, ఎన్. ఎం. ఆటాం 51, మహమ్మదీరు 51, అల్లాడీను ధంజి 51, సరోజినీనాయుడు 50, రంగమ్మ ఓబులరెడ్డి 50, డా॥ ఎల్. పరీకు 50, డి. వి. దేశాయి 50, హెచ్. ఎస్. పాండ్య 50, వెంకట్రావు సిస్టాద్వారా 39, ఎం. రామమూర్తి ద్వారా 30-12-0, టైమ్సుపత్రిక కంపోజింగు 30, గజ్జల రామలింగం ద్వారా 30, జి. మల్లికార్జు 30, గోపర్తి కంట్రిక్ 25, బి. హనుమంతరావు 25, వనుబాయి వి. దేశాయి 25, మెహరాలి అబ్దుల్లా 25, ఆర్. మోతిరాం 25, వి. సి. పాండే 25, ఎస్. ఆర్. శిక్ష 25, 'ల్యాడాంగ్రులు 25, ద. కనడావ్యవసాయ సహకారసంఘం 25, సి. ఎస్. ప్రొఫ్ 25, బర్జపతిద్వారా ఆడార్జ్సుఉద్యోగులు 24-2, ఎస్. సి. ఎస్. ఆచార్యద్వారా 28, ఎఫ్ సిసిరు 20, డి. సాంబమూర్తి 16, డి. రాజేశ్వరయ్య 11, కే. గోపాలస్వామి 10, ఎఫ్ ఎమ్ రాజా 10, ఎ. ఎస్. ఏకాంబరయ్యగారు 10, ఎస్. కాలి నటేశ్వరను 10, ఎస్. బి నాగేశ్వరు 10, ఆర్. డి. పంతులు 10-14, ఎస్. బి. సుబ్రహ్మణ్యం 10, డా॥ పైటరు 10, ఎం. వి. ఆర్. రావు 10, ఒక దాక్షిణాత్యుడు 10, కె. ఎ. చిదంబరం 5, ఎస్. శ్రీనివాసను 5, కె. ఎస్. హిరేల్కరు 5.

మొత్తం రూ. 57219-12-0.

అమృతలాలు సేటుగారు రూ 8000 విలువచేయు 17 బేళ్లవస్త్రము లిచ్చిరి.

రేపల్లె ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకి ఎన్నికలు

రేపల్లె, నవంబరు 1:—

పై సంఘముయొక్క సాధారణ సంఘ సమావేశము నిన్న జరిగి యీ దిగువవారిని డైరక్టర్లుగా ఎన్నుకొనినారు.

శ్రీ పాతూరి సుబ్బయ్యచౌదరిగారు. అధ్యక్షులుగను శ్రీచావలి శ్రీకృష్ణయ్యపంతులుగారు (వకీలు) కోశాధిపతిగాను, శ్రీ గాజుల వెంకయ్యనాయుడుగారు, భాగవతుల సత్యనారాయణగారు (యం. బి. యస్.), జనాబ్ మహమ్మద్ ఖాసీమ్ సాహెబ్‌గారు, బోయనపల్లి వెంకయ్యనాయుడుగారు, పడిలిపూడి వెంకట్రామయ్యగారు, పల్లిబోతు వీరభద్రయ్యగారు, కొట్టా నాగభూషణంగారు డైరెక్టర్లుగా నెన్నుకోబడిరి.

23-వ ఆంధ్ర మహాసభ

పూర్తి తీర్మానాలు

(నిన్నటి తరువాయి)

మదరాసు, నవంబరు 1:—

9. రాయలసీమ ఖామనివారణనిధి:— ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్ విజయానంద గజపతి మహారాజకుమారుగారు విశేష శ్రమాదులకోర్చి రాయలసీమ ఖామనిధి ఏర్పాటుచేసి నిధిని సమకూర్చి అర్హులకు సాహాయ్యమొనర్చినందుకు శ్రీవారికిని వారికి ఈ మహాకార్యమున అన్నివిధముల తోడ్పడిన తోడిసభ్యులు శ్రీ బెజవాడ రామచంద్రరెడ్డి కమిటీవారికిని విరాళములనొసగిన దాతలకును ఇతర అభిమానులకును ఈ మహాసభవారు తమకృతజ్ఞతా పూర్వక అభివందనములను సమర్పించుచున్నారు.

10. మద్రాసు రేడియో కార్యక్రమములో సంగీతవిషయమై తెలుగుభాషకు తెలుగువిద్వాంసులకు జరుగుచున్న అన్యాయములను గురించి ఆంధ్రదేశమునుండి ఎన్నియో సంస్థలద్వారా విన్నపములను పంపుకొన్నను ప్రయోజనకారి కాకపోవుటచే ఈ విషయమున ఆంధ్రులకు కలుగుచున్న అన్యాయమును తొలగించుటకు, తగుచర్యకైకొనుటకు ఈ క్రిందివారిని ఉపసంఘముగా ఎన్నుకోవలసినదిగా ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ఉపసంఘం:—దివాన్ బహదూర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడు, శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య, శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరి, (కన్వీనరు) శ్రీ బుడుతూరి తిమ్మప్ప, శ్రీ జి. వి. కృపానిధిగార్లు.

11. ఆంధ్ర మహాసభవారు ఆంధ్రదేశ చరిత్రమును ప్రకటించుటనుగురించి విశాఖపట్టణము సమావేశములో చేయబడిన తీర్మానమును బలపరచుచు ఆంధ్రుల చరిత్రమును సంస్కృతిని సమగ్రముగ తెలుపు గ్రంథమును ప్రకటించుట అత్యవసరమని నిర్ణయించుచు ఈ విషయమై గత సమావేశములో ఏర్పరచబడిన ఉపసంఘమువారు ప్రారంభించిన పనిని కొనసాగించుటకును సమర్థులయిన ఆంధ్రపరిశోధక పండితులచే పై గ్రంథమును వ్రాయించుటకును దానిని ప్రకటనార్హముగా తయారు చేయుటకును ప్రకటనకు కావలసిన అన్నియేర్పాటులను చేయుటకును ఈ సభవారు ఈక్రింది ఉపసంఘమును ఏర్పరచుచున్నారు.

శ్రీ బెజవాడ రామచంద్రరెడ్డిగారు (అధ్యక్షులు), డా॥ మారేమండ రామారావుగారు (కార్యదర్శి), శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు, డా॥ నేలటూరి వెంకటరమణయ్యగారు, డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులుగారు, శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుపంతులుగారు, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు.

12. ఆంధ్రమహాసభపక్షమున బొంబాయి నగరములో రాయలసీమ ఖామనివారణకు గాను నిధిని వసూలుచేసిన పూజ్య. శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారికిని బొంబాయిలోని ప్రముఖులగు శ్రీ శాంతి సుమార్ మురార్జీ, శ్రీమతి లీలావతిముంషీ, శ్రీమతి లేడీ రామారావు, శ్రీ బి. హనుమంతరావు, శ్రీ యస్. సి. యన్. ఆచార్య శ్రీ వెంకటరావు శిష్ట, శ్రీ దుండిగళ్ల రాజేశ్వరయ్య, శ్రీ వెంకటనారాయణ పాత్రుని శ్రీ డి. వి. ఎల్ నరసింహారావు, శ్రీ చావలి నాగేశ్వరరావుగార్లు మొదలైనవారికిని రాయలసీమ ఖామనివారణ సంఘమువారికిని ఈనిధికి విరాళములను ఒసగిన ఉదారహృదయులగు శ్రీ శ్యామలదాస గాంధీ, శ్రీ అమృతలాల్ సేఠ్, సోరాబ్ తాతాట్రస్టు, సింధియాస్టీమ్ నేవిగేషన్ కంపెనీ, వాడియా ధర్మసంస్థ, దివాన్ బహదూరు నారాయణరావు, బి. శాయన, నేవల్ విమెన్స్ కౌన్సిలు మొదలైన వదాన్యశేఖరులకును ఈ సభవారు తమ హృదయపూర్వక కృతజ్ఞతా వందనములను అర్పించుచున్నారు.

సదరు నిధిని వినియోగించు విషయములో ఈ మహాసభ తరపున అధ్యక్షులగు శ్రీ సర్ విజయా గారును, శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారును శ్రీ టి. ఎస్. రామకృష్ణరెడ్డిగారును, శ్రీ జి. తిమ్మప్ప సెట్టిగారును ప్రతినిధులుగా ఉండి బొంబాయి కమిటీవారితో కలిసి పనిచేయుటకు ఈ సభవారు ఇందుమూలముగా అధికార మిచ్చుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు రాష్ట్ర సరిహద్దులు నిర్ణయించుట ముఖ్యావసరమగనుక ఆంధ్రుల జనాభాలెక్క దాఖలాలను ఇతర సాక్ష్యములను విచారించి భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతమునకు అనుగుణముగా ప్రత్యేకాంధ్రరాష్ట్రముయొక్క సరిహద్దులు నిర్ణయించి తమ నివేదికను ఆరు నెలలలో స్థాయీసంఘమునకు పంపవలసినదని కోరుతూ ఈ క్రింద పేర్కొన్న ఉపసంఘమువారిని నియమించడమయినది.

ఉపసంఘం: సర్ ముత్తా వెంకటసుబ్బారావుగారు (అధ్యక్షులు) శ్రీ బులుసు సాంబమూర్తిగారు (కన్వీనరు) శ్రీ బొబ్బిలి రాజావారు, శ్రీ వి. హరిసర్వోత్తమరావుగారు, శ్రీ కె. కోటిరెడ్డిగారు.

14. ఆంధ్రదేశమునుగురించియు ఆంధ్రులను గురించియు సర్వవిషయములను విశదముగ తెలుపు ఆంధ్ర సర్వస్వమును ప్రకటించి ఆంధ్రదేశమునకు అధికమగు సేవ కావించిన శ్రీ మాగంటి బాపినీడుగారిని ఈ సభవారు అభినందించుచు వారి గ్రంథమును ప్రతి ఆంధ్రుడును చదువవలెనని, ప్రోత్సహించవలెనని, ప్రతి ఆంధ్ర గ్రంథాలయమును ఇతర సంస్థలవారును గ్రంథమును కొనవలెననియు ఈ సభవారు కోరుచున్నారు.

15 (1) మద్రాసు రాష్ట్రమునుంచి ఒరిస్సా రాష్ట్రమునకు అన్యాయముగా మార్పుజేసిన గంజాం కొరాపుట్టి జిల్లాలను తిరిగి క్రొత్త ఆంధ్రరాష్ట్రమునకు మార్పవలెనని ఈ సభవారు తమ దృఢాభిప్రాయమును తెలుపుచున్నారు.

(2) ఒరిస్సా రాష్ట్రములో గంజాం కొరాపుట్టి జిల్లాలను ఏకముచేయకపూర్వం తెలుగు ఒరియా ఉపాధ్యాయులకు గల దామాషా ఏవిధంగా ఉండేదో ఆవిధంగా ఉండేటట్టు మారవలెనని ఒరిస్సా ప్రభుత్వమువారిని కోరవలెను.

(3) గంజాం కొరాపుట్టిజిల్లాలలో ఉద్యోగములకై ఎవరినైనా నియమించే టప్పుడు తెలుగు బాగా తెలిసిన వారినే నియమించవలెనని ఒరిస్సా ప్రభుత్వమువారిని కోరవలెను.

16. శ్రీ సాంబమూర్తి ఉపసంఘంవారు తయారుచేసిన ఆంధ్ర మహాసభా నిబంధనలను స్థాయీసంఘమువారి సవరణలతో సంప్రతించుకొని ఈ మహాసభవారు కొద్ది మార్పులతో ఆమోదించిరి. అందు ముఖ్యమయినది కార్యవర్గ నిర్మాణమునకు సంబంధించినది. కార్యవర్గ సభ్యులను స్థాయీ సంఘమువారు ఎన్నుకోవలెనన్న సవరణ నిరాకరించి ఉపసంఘంవారు చెప్పినరీతిని కార్యవర్గమును ఏర్పరచు అధికారము సభాధ్యక్షులకే విడిచిపెట్టుచు మహాసభవారు తీర్మానించడమయినది. సభాసమ్మతములైన నిబంధనలు పత్యేకముగా ప్రకటితములగును.

17. మహాసభ తరపున అధ్యక్షులవారు త్రియుతులు జి. తిమ్మప్పచెట్టి, పి. వెంకటసుబ్బారావు, రాజగోపాలచెట్టి, వై. ఎస్. హనుమంతరావుగార్లు మొదలయిన ఆహ్వాన సంఘ సభ్యులందరకును వందనము లర్పించిరి.

18. రాబోవు మహాసభా సమావేశము చిత్తూరులో జరుపుటకు వచ్చిన ఆహ్వానము అంగీకరించడమయినది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, నవంబరు 8:—

(581 పా॥ బా॥ 1-కి ఎప్పు లోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెడ్డికాయ	75-8-0	76-2-0
,, ,, ,,		

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి నెక్కురకం స్టాకులేదు

ఎక్స్‌పెల్లర్ (Inclusive of sales tax) Rs. 165-0-0

కొబ్బరినూనె 38 పౌనులు గల

డబ్బా 1-కి	17-6-9	
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు		
ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం	205-0-0	

శక్కర

కాన్పూరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 8:— 1-0 xo.

పవరను 1-కి (బోకు ధర)	53-4 0	
పవరను 1-కి (చిల్లర ధర)	58-6-0	
పెట్లా బంగారు (తులం)	78-0-0	
గోల్డు మూసా తు 1-కి	77-4-0	
సీమవెండి తులము 100-కి (రెడి)	120-4-0	
వెండి తులం 1-కి	1 3-6	

స్వదేశీ మిల్లు నూలు

మదరాసు, నవంబరు 8:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై
64/2 నిప్పాన్ నలవరకం	35-8-0
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	16-0-0
40 నెం. (5పా॥కట్ట) బూడిదరంగు	10-12-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	20-0-0
80 నెం (5 పౌనులు)	28-8-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20 కొచ్చిన్ (10 పా॥ కట్ట)	స్టాకులేదు	
20½ కంబోడియా (10 పా॥ కట్ట)	15-7-0	
40 నెం కామధేను (10 పౌ)	20-7-0	
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు	
60 నెం పయనీరు (5 పౌ)	21-4-0	
80 నెం. పయనీరు (5 పౌనులు)	29-8-0	
80 నెం.	28-4-0	
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు	
,, ,, ఇతర రకాలు	,,	
28 నెం (10 పౌ)	17-8-0	
30 నెం ,,	18-0-0	
32 నెం ,,	19-2-0	

ప్రశస్తమయిన కార్ బ్యాటరీ

యని ప్రపంచ మంతట పేరు గాంచినవి.



కార్ స్టార్టింగుకు, లైటింగుకు

Local Agents:—

THE GENERAL ELECTRIC CO., (INDIA) LTD.

MAGNET HOUSE, Mount Road, Madras & at Bangalore, Coimbatore & Hyderabad.

Ex. 702

లివరజన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోచరహితముగా చేయబడినది. తరచరాలుగా లివరుకు బలము నిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలువెడలించునట్టివియు అయిన మందులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.

SPK. 24 TG.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో, 114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

రక్త—దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు	రూ. 1—4—0
16 ఔ॥ ,,	,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

మీ వెంట్రుకలను కాపాడుటకు సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిష్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13...

ఒట్టో డిల్ బహార్ (రిజిష్టర్డు)

అది మనోహరమైన అత్తరు - అసాధారణమైనది. దానితో పోల్చదగినది యింకొకటి లేదు

½ కా. సీసా రూ. 1/8/- డ్రాం సీసా రూ. 0-14-(

హోల్ సేలంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. A

నవయౌవనము

పర్యవృద్ధి! ఎ. పి. యాకుతి శ్రేష్ఠమైనదుండు. శేజస్వంతమైన పుంసత్వము నిచ్చి, క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చి ఎల్లరకును దాంపత్య జీవితముయొక్క ఆనందమును కలుగ జేయును. పెల సీసా రు. 10/-

మదరసుండ్రీఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు

బెజవాడ:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కు రోడ్డు.

కాకినాడ:—లక్ష్మీ నారాయణ అండ్ కో.

రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్ రోడ్డు.

పాలకొల్లు:—బాంబే టేడింగు కంపెనీ.

హింద్

మేలు రకం సైకిళ్లకెల్ల

మిక్కిలి తక్కువ

ఖరీదైనది



విశేషమైన పెండ

రూ. 250/-

రూ. 110/-

రూ. 100/-

రూ. 90/-

హింద్ సైకిళ్ల నేడు ఇండియాలో దొరకు మేలు రకం సైకిళ్లల కెల్ల హింద్ మిక్కిలి శ్రేష్ఠమైనదని యీ మధ్య జరిగిన సైకిళ్ల ధరల విచారణలో తేలినది. దాని మాదిరి విదేశపు సైకిళ్ల కంటె దాని ఖరీదు 100$ 33 తక్కువ.

హింద్ సైకిళ్లు ప్రభుత్వం వారికే దాగుగా పరీక్షింపబడి ఆమోదింపబడినవి. మిలిటరి, తదితర ప్రభుత్వ శాఖలలో యీ సైకిళ్లు వేలకొలదిగా వాడబడుచున్నవి.

N200

మీ హింద్ సైకిలును నేడే కొని డబ్బులాదాము బేసుకొనుడి

హింద్ సైకిల్స్ లిమిటెడ్

మేనేజింగ్ యజమాని: బిర్లా బ్రదర్సు, బొంబాయి

ఫ్యాక్టరీ 250, వాల్కీ, బొంబాయి.

మద్రాసు సైనిడ్సీకి సోల్ ఏజంట్లు:—డిలమ్బు ట్రేడింగ్ కంపెనీ, 6 సుంకురామచెట్టివీధి, మద్రాసు; 44 ఆల్లిసన్ స్ట్రీట్, పెరంబూరు.

కాశ్మీర్

దగ్గులమోహనివారిణి

'జిన్నా హత్యాప్రయత్న' నేరం

జిన్నాగారి సాక్ష్యం

బొంబాయి, నవంబరు 2:—

మ. ఆ. జిన్నాగారిని చంప యత్నించిన రఫీకు పదేళ్ళు మజంగాపై కేసు విచారణయందు నేడు ఆతని ఘటాను సాక్షులను, మోటారుడ్రైవరు సాక్ష్యమిచ్చిరి. తరువాత జిన్నాగారు సాక్ష్యమును ముద్దాయి స్వయంగా క్రాసుపరీక్షచేసెను. ఒక గంటసేపు జిన్నాగారు బోనులోనుండిరి. నేడు సాక్ష్యం ముగియలేదు. న్యాయమూర్తి బ్లాన్సెగారు సాక్షులసాక్ష్యం తెలుపుచున్నపుడు పలు సారులు లేచి దిగి వానివద్దకుపోయి జిన్నా యింటిప్లాను బోధపరచెను. డ్రైవరు తాను జిన్నాయు ముద్దాయియు పెనగులాడుచుండగ పోయి, ముద్దాయిచేతిలో కత్తి తీసుకొంటినని చెప్పినపుడు జడ్జి క్రిందకు దిగి, తనచేతిలో కత్తి పుచ్చుకొని ఎట్లు విడిపించెనో చూపమని కోరెను. అతడట్లు చేయగా సంతృప్తిచెందితి ననెను. సాక్షుల సాక్ష్యం చెప్పుచుండగ జిన్నాగారు కోర్టులోనికి వచ్చి కూర్చుండగా డిఫెన్సువకీలు డా॥ దారువాలాగారు ఆక్షేపించగా జిన్నాగారు వెడలిపోయిరి.

ముద్దాయిచెయ్యి కత్తిని ధరింపజాలదనియు, కొన్నేండ్లక్రిందట ఎలక్ట్రిషుపాకు రగిలినదనియు, వైద్యునిచే అతనిచెయ్యి పరీక్ష చేయించవలెనని అతని వకీలు కోరెను. జడ్జి అంగీకరించెను. క్రాసు పరీక్ష చేస్తూ తన వకీలు దగ్గర మాట్లాడ దానికి రాగా ముద్దాయి పెద్దకేక వేసి, "నేను అబద్ధాలాడను నాదేముడు అబద్ధాలాడివ్వడు"అని చెప్పెను. వకీలు లేకుంటే నీవ వాదించుకుంటావా యని జడ్జి అడుగగా అవునెనెను.

జిన్నాగారికి యిది జరిగిన తరువాత 18 లేఖలు కాశ్మీరు లనబడువారి వద్దనుండి వచ్చినవని ప్రాసిక్యూషను వకీలు అని చదివెను. అవన్నీ కాశ్మీరులలో భేదాభిప్రాయాలు కలిగించుటకు కిట్టనివారు వ్రాసినవనీ ముద్దాయి సూచించెను. అతను జిన్నాను, పాకిస్తాను గురించి, దానుపత్రిక గురించి జిన్నా - హజరతు మోహినీ విభేదాలూర్చి ఎన్నో ప్రశ్న లడిగెను. జిన్నాగారు తాను తన సాక్షులకు సాక్ష్యం యిచ్చుట గూర్చి బోధచేయలేదనియు, పోలీసువారు వారిద్దర తాను లేనపుడే స్టేటుమెంటులు గైకొని రనియు చెప్పిరి.

శ్రీ సుబాస బోసువై కేసు

కలకత్తా, నవంబరు 2:—

సుబాస చంద్రబోసుగారు 1940 ఏప్రిలు 11 వ తేదీన మహమ్మదాలీ పార్కులో ఉపన్యసించినందుకు, తన ఫార్వర్డుబ్లాకు పత్రికయందు "పరీక్షాదినం" అను వ్యాసము వ్రాసినందుకు గలకేసు ప్రధాన మేజస్ట్రేటు కోర్టులో నేడు విచారణకు రాగా బోసుగారి అస్తులను గూర్చినకేసు కలకత్తా హైకోర్టులో ఫిబ్రవరిలో ముగియనుంది. గావున ఈ కేసు 1944 మార్చి 3 వరకు వాయిదా వేయమని పబ్లికు ప్రాసిక్యూటరు కోరినందున అట్లు వాయిదా వేయబడెను.

బోనుగారు ఈ కేసు విచారణయందుండగనే పారిపోయిరి. వారి ఆస్తి జప్తుచేయమని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

సేవనలు డిఫెన్సుకౌన్సిలు

ఢిల్లీ, నవంబరు 2:—

వైస్రాయిగారి అధ్యక్షతను సేవనలు డిఫెన్సుకౌన్సిలుసభ నేడు జరిగెను.

భారతీయ వైమానికులను మంచివారిని చేర్చుకొనుటగూర్చి చర్చ జరిగెను. తరువాత డా॥ అంబేద్కరుగారు బొగ్గు ఉత్పత్తి సలహాసంఘాన్ని ఒకప్రకటన గావించిరి.

సింహళంలో భారతీయకూలీలకు ఇస్తున్న సరుపుధత్యాలు చాలవనిరి. ప్రభుత్వ నిర్ణీత సరల ననుసరించి అవి నిర్ణయింపబడినవని సరసనం తెల్పుచు యం. యస్. అనీగారు సింహళంప్రభుత్వానికి వ్రాసిరి.

అఖిలభారత వాతావరణం

పూనా, నవంబరు 8:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) గడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు అక్టోబరు 30 వ తేదీ ఉదయం 8 గం॥ వరకు లెక్కలు దిగువ ప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	89	91	0
బొంబాయి	93	72	0
కలకత్తా	87	7	0
కాన్పూరు	88	1	0
కటకం	84	7	0.1
డార్జిలింగ్	9	49	0
ఢిల్లీ	90	0	0
జేరా డన్	83	55	0
జబోబాబాద్	98	6	0
కరాచి	102	69	0
లాహోరు	92	6	0
లక్నో	89	57	0
మదరాసు	87	70	0
నాగపూరు	85	59	0
పాట్నా	88	70	0
పెషావరు	87	57	0
షిలాంగ్	103	54	0
సిమ్లా	67	53	0

మదరాసు రేడియో

(4-11-1943 గురువారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు, 8-30 నుండి 9-0. మ. 1-0నుండి 1-30 టి. బి. వీరరాఘవదాస్ (ఫిడేలు) 1-40 రికార్డులు. 2-10 పి. వి. భాగీరతి. 2-30 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం 5-0 రికార్డులు, 5-30 ఏ. వి. నారాయణప్ప 6-15 రికార్డులు 6-45 జంత్రపమేళనం. 7-0 తమిళప్రసంగం. 7-10 కే. ఆర్. గణపతి (మురళి) 7-45 ప్రత్యక్ష సౌందర్య మూర్తి తెలుగులో యస్. యస్. చామకూర్ ప్రసంగం. 8-0 యస్. చొక్కమ్మ. 9-45 ఆంగ్లమున ప్రసంగం. 10-0 నుండి 10-30 ఏ. వి. నారాయణప్ప.

(60-98 మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41,27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె 2-5 తెలుగులో వార్తలు.

(48.73 మీ.) సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె 7-0 కే. ఆర్. గణపతి (మురళి) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం 7-45 నుండి 9-15 మదరాసు 1 లో వలె.

(60.98 మీ) రా. 9-30 రికార్డులు 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె

బెజవాడ మునిసిపలు కౌన్సిలుమీటింగు

బెజవాడ, అక్టోబరు 30:—

బెజవాడ మునిసిపల్ కౌన్సిలువారు వైర్ మేన్ రావుసాహెబు డాక్టరు డి. గోవిందరాజులు నాయుడుగారి అధ్యక్షతన సమావేశమై ఎజండానిమయములను చర్చించిరి. సభాప్రారంభమున 1942 సం॥ 38 ఆక్టు 27 నిబంధనప్రకారం ఎజండా కమీషనరే తయారుచేయవలసిన దనియు వైర్ మెన్ ఈ ఎజండా తయారుచేసిరి గనుక ఈమీటింగు చెల్లదనిరి. ఆ ఆక్షేపణను వైర్ మెన్ గారు తోసివేసిరి. ఒకతీర్మానము అయినతరువాత తిరిగి మూడుమాసములలోపల ఆతీర్మానము చర్చకు తేరాదనియు పెండర్లతీర్మానము అటుల వచ్చినదనియు చెప్పగా అదియు తోసివేయబడెను. తర్వాత సుబ్బారావుగారి సవరణ మరియొకటి తోసివేయబడి తీర్మానము ఇదివరకే అంగీకరించబడినదని చెప్పగా దానిమీద ముగ్గురుసభ్యులు సభనుండి వెళ్లిపోయిరి.

ఆంధ్ర మహాసభకు లోగడ ప్రధానకార్యదర్శిగా యున్న శ్రీ గుమ్మడిదల వెంకటసుబ్బారావుగారు, సర్ విజయరాఘవాచారియుకు ఆంధ్ర మహాసభా కార్యవర్గమునందు ఒసగిన సభ్యత్వమునకు రాజీనామానొసంగిరి.

శ్రీ॥ శ్రీ॥ డా. క్షీరసాగరంగారు

బెజవాడ, అక్టోబరు 30:—

గవర్నమెంటు డాక్టరుగా పనిచేసి పుష్కార వేతనము పొందుచూ బెజవాడలో కన్నుఆసుపత్రిపెట్టి చాలాకాలంనుంచి పని చేయుచూ చాలా పేరు ప్రతిష్ఠలు కలిగి నటువంటి డా॥ క్షీరసాగర్ గారు వారం రోజులక్రిందట వారి గుర్రం బండిమీద వెళ్లుచుండగా మరియొక ఎద్దుబండికి తగిలి పడిపోయి తలకు బలమగు గాయము తగిలి మొన్నటిరోజున చనిపోయిరని తెల్పుటకు విచారమగుచున్నది. వీరు లీదలఎడల చాలా దయతో వుండెడివారు. (స్వ. వి)

కోటంరాజు రామారావు

బెజవాడ, నవంబరు 2:—

'నేషనల్ హెరాల్డు' పత్రిక సంపాదకులు శ్రీ కోటంరాజు రామారావుగారున్నూ, పుయ్యూరు కుమారరాజాగారున్నూ ఇటీవల ఉదయభారతి గురుకుల బాలవిద్యాలయం సందర్శించారు. శ్రీ బి. మాధవశర్మగారు వీరికి పుష్పకూ స్వాగత మొసంగిన పిమ్మట అతిథులందరూ విందారగించారు. అనంతరం శ్రీ రామారావు, పుయ్యూరు కుమారరాజాగార్లు విద్యార్థులకు హితోపదేశ మొనరించి, విద్యాలయకృషిని ప్రశంసించారు.

సత్రం అమ్మకం

రేపల్లె, నవంబరు 1:—

రేపల్లె టౌనుస్టేషనుదగ్గర కీ॥ శే॥ అయ్యన్న శెట్టిగారిచే లోగడ ప్రజాసౌకర్యంకొరకు కట్టించిన సత్రమును వారి కొమారులు అమ్మినారు. దీనిని శ్రీ తటవర్తి రామమోహనరావుగారు, కొని ప్రజాసౌకర్యమునకు వినియోగించుచున్నారు.

కలకత్తాలో 76 చావులు

కలకత్తా నగరంలో నవంబరు 1 వ తేదీన అకలిచావులు 76. 98 మంది ఆస్పత్రుల నుండి విడుదల చేయబడిరి. 178 మంది ఆస్పత్రులలో చేర్చబడిరి.

క్వినైను విక్రయం

ఎల్. ఐ. ఎం. లకు గూడ ఒసంగబడును

మదరాసు, నవంబరు 3:—

ప్రభుత్వంవారి సీం క్రింద నా వస్తువులు (క్వినైను) విక్రయించు లైసెన్సు గ్రామములందు ప్రాక్టీసు చేస్తున్న ఎల్. ఐ. ఎం. వైద్యులకు గూడ యివ్వబడ్డునని మదరాసు ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి. అయితే జిల్లాసర్జను అట్టి వైద్యులకు క్వినైను యిచ్చిన గ్రామవాసులకు అందునని సంతృప్తిచెంది సర్టిఫై చేసినవారికే ఆ లైసెన్సు ఒసంగబడును.

రాకపోకలు

సి. హెచ్. మాస్టరు మన్ ఐ.సి.యస్. గారు నిన్న సాయంకాలం ఏలూరుకు వెళ్లిరి

లెఫ్ కర్ యం. జి. ప్లాట్సుగారు చీఫ్ ఇంజనీరు నిన్నరాత్రి తిరుచినాపల్లికి వెళ్లిరి

లైసెన్సులేక బియ్యం అమ్మినందుకు జరిమానా

జార్జిటవునులో ఒక ఆహారపదార్థముల కొట్టు మేనేజరు హీరాలాలు అనునతడు గత మేమాసమున లైసెన్సులేదు బియ్యం అమ్మిన నేరమునకు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు శ్రీ జి. వెంకటేశ్వరన్ గారిచే రూ. 200 జరిమానా విధింపబడెను.

తెలుగు ఉపన్యాసం పోటీ

పచ్చయప్ప కాలేజీ తెలుగు సంఘం యాజమాన్యమున వివిధ కాలేజీల విద్యార్థుల మధ్య 4 వ తేదీ సాయంకాలం 4-15 గంటలకు తెలుగు ఉపన్యాసముల పోటీ గౌ॥ న్యా॥ బి. సోమయ్యగారి అధ్యక్షతన జరుగును. రావుబహదూరు వి. తిరువెంకటాచారి చెట్టి కప్పు బహుమతిగ యివ్వబడును.

మదరాసు ప్రభుత్వ ప్రకటన:— (ఫ్లాట్ ప్లేట్) నాలుగు గాలస్ కిరసనాయిలు పబ్బాధర నవంబరు 1 వ తేదీనుండి భారత ప్రభుత్వము హెచ్చించారు (ఫ్లైటుప్లేటు) కిరసనాయిలు యానిటు 1 కి రూ 1-12-0 అమ్ముతారు.

నవంబరు 11 నిశ్శబ్దం

గతయుద్ధంలో చనిపోయినవారి స్మారకార్థము యుద్ధవిరామవార్షికదినం నవంబరు 11వ తేదీ ఉదయం 11 గం. అందరు 2 నిమిషాలు నిశ్శబ్దంగానుండే యేర్పాటు రాజుగారి కోర్కె-ప్రకారం ప్రభుత్వంవారు చేయదలచి, ఆ రెండు నిమిషాలు సామ్రాజ్యమంతటిలో అన్నిపనులు నిలిపి అందరు నిశ్శబ్దంగా నుండాలనియు, 11 గం. సరిగా మదరాసులో సుండు ప్రేల్చబడుననియు, మరల 11-02 గం. ప్రేల్చబడుననియు ప్రకటించుచున్నారు.

రాయలసీమలో కంబోడియా పత్తి

ప్రభుత్వప్రకటన:—

రాయలసీమలో కంబోడియా పత్తి పెంచుటకు వ్యవసాయశాఖ డైరక్టరు గావించిన ప్రతిపాదన అంగీకరించదగినది. నల్లరేగడభూములకల వ్యవసాయక్షేత్రములలో దీన్ని పెంచుదురు.

ఇందుకు ఒక గెజెటెడు ఆఫీసరునియమింతురు. ఇతనిని 'అగ్రికల్చరల్ అసిస్టెంటు కాటన్ స్పెషలిస్టు' అని వ్యవహరింతురు. ఇతని కార్యాలయము శిరుగుప్పలో నుండును. నంద్యాల శిరుగుప్ప భూములను ఇతడు తనిఖీచేయుచుండును. ఇందుకు సాలీనా రూ 69,560 లును నికరపుఖర్చు రూ 920 ను మంజూరుచేయబడెను. ఇది ఏడేండ్లకాలము పరిశీలించబడును.

రష్యాయుద్ధం

(1 వ పేజి తరువాయి)

నవంబరు 1 తేదీని రష్యాలోని అన్నిరంగములలో 82 జర్మనుటాంకులు, 17 జర్మనువిమానాలు ధ్వంసమైనవి.

బాల్టిసముద్రంలో 12 వేల టన్నుల జర్మను రవాణానావ మునబడెను.

క్రిమియాలో జర్మనుల ఆక్రమాలు

మాస్కో, నవంబరు 2:—

క్రిమియాలో 2½ లక్షల మంది క్షతగాత్రులైన జర్మను సైనికులు ఆస్పత్రులలో ఉన్నారు. క్రిమియాను జర్మనులు ఖాళీచేసి వెళ్లిపోవుచున్నారు. కాని, ఆస్పత్రులలో చికిత్సపొందుచున్న గాయపడిన సైనికులను అందరిని తీసికొనిపోజాలకున్నారు. తీవ్రగాయములచే బాధపడుచున్న వారిని తుపాకులతో కాల్చి అచటనే తుదముట్టించుచున్నారు. టామానులో జర్మను సేనలు పలాయనం ప్రారంభించినాటి నుండియు క్రిమియాలో జర్మనులు తొందరగా దుర్గములను నిర్మించుకొనుచు క్రిమియాకోస్తాను బందోబస్తుచేయుట ప్రారంభించిరి. క్రిమియా ద్వీపకల్పంలోని ముఖ్యమైన భవనములన్నింటిని జర్మనులు ఇప్పుడు ధ్వంసంచేసి పోవుచున్నారు.

క్రిమియాలోని రైతులెవ్వరును, యీ ఋతువులో క్రొత్తసాగు ప్రారంభించి విత్తు జాటుట కూడదని జర్మనులు ఉత్తరువు చేసిరి. అందుకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారికి మరణదండన విధింపబడునని ప్రకటించిరి.

కంపెనీ రైల్వేల కొనుగోలు

రాయబారములు సంతృప్తికరముగా జరుగుచున్నవి

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 2:—

కంపెనీలవారు నిర్వహించుచున్న బెంగాల్ నాగపూరు, సౌత్ ఇండియా. సదరన్ మహారాటా రైల్వేలను కొనుటకు లండనులో రాయబారములు సంతృప్తికరముగా సాగుచున్నవి. రాబోవు ఫిబ్రవరి మాసమున రైల్వేబడ్జెటు ఉపన్యాసము గావించు నప్పుడు సర్ ఎడ్వర్డు బెంథాలు గారు యిందు విషయమై ప్రకటనచేయు నవకాశము కలదు. నిర్ణయముమాత్రము అంతకు పూర్వమే జరుగవచ్చును. ప్రభుత్వమువారు గరిష్ఠధరలను నిర్ణయించి, కాంట్రాక్టుకాలము పూర్తికాగానే అధరకు మించకుండ రైల్వేలను కొనవలెనని ఇండియా మంత్రిని కోరిరి. సౌత్ఇండియన్, సదరన్ మహారాటా రైల్వేలతో కంట్రాక్టులు 1944 సం॥ డిసెంబరు 31 వ తారీఖుతోను, బెంగాలు నాగపూరు రైల్వేతో కంట్రాక్టు 1947 సం॥ డిసెంబరు 31 తేదీతోను అంతమొందును. ఈకాంట్రాక్టులను అంతమచేయుచు సకాలమున నోటీసు ఒసంగబడును.

రైల్వేపనివారి అలవెన్సులు

అలవెన్సులను యింకను పెంచవలెనని రైల్వేపనివారు కోరుచున్న కోర్కెను ప్రభుత్వమువారు ప్రతిఘటింతురని ఊహింపబడుచున్నది. అన్నిచోట్ల అలవెన్సులు ఒకే విధముగా నుండు విషయమై సలహా నొసంగుటకు ప్రభుత్వమువారు గ్రెగరీగారి యాజమాన్యమున ఒక ఉపసంఘ మేర్పరిచియుండిరి. ఈ ఉపసంఘము నివేదిక పంపువరకు ప్రభుత్వమువారు యిందు విషయమై నిర్ణయము చేయునవకాశము లేదు. రెండవది, ఇతర ప్రభుత్వోద్యోగములలోను, ప్రైవేటుసంస్థలలోను పనివారికి లభించుచున్న అలవెన్సులకంటె రైల్వేపనివారికి యెక్కువ అలవెన్సులు ముట్టుచున్నవని చెప్పుచున్నారు. అలవెన్సులు మాత్రమే గాక గోధుమలు, బియ్యము, నూనె, నెయ్యి, వస్త్రములు మున్నగు వస్తువులు రైల్వేదుకాణములలో చవకగా రైల్వేపనివారికి లభించుచున్నవి. రైల్వేపనివారికి నెలకు 15 శేర్ల గోధుమలు లభించుచున్నవి కనుక రైల్వేపనివారు సణగరలసిన కారణము లేదని చెప్పుచున్నారు.

మాస్కో నిర్ణయాలు

(1-వ పేజి తరువాయి)

గ్రేసు సభ్యులు యీ విధముగా అభిప్రాయం దెలిపిరి. మాస్కో నిర్ణయాలు ఎప్పటివలె విశేషమేమీ లేకుండా సామాన్యముగా నున్నవి. దానిలో కొత్తఏమీలేదని సెనెటరు వాలరు చెప్పెను.

పరతంత్రదేశాల స్వాతంత్ర్యమునురక్షించే లాగున వాగ్దానాలు ఒడంబడికలలో చేసియుండుట అవసరమని రాబర్టు రెవాల్డ్సుగారు నుడివిరి.

న్యూస్ క్రానికలు అభిప్రాయం

పోలెండు సమస్య సంభాషణలలో ప్రస్తావ రాకపోవుట, యూరోపు సలహా సంఘములో ఫ్రాన్సును చేర్చకపోవుట మంచిదికాదని న్యూస్ క్రానికలు పత్రిక వ్రాసెను.

మాడ్రిడ్, నవంబరు 2:—

మాస్కో సంభాషణల సైనికఫలితములే తాము ముఖ్యముగా లెక్క చేయవలసిన విషయ మని జర్మను అధికారవర్గాలవారు కవిస్తున్నట్లు ఒక మాడ్రిడ్ పత్రికయొక్క బర్లినువిలేఖరి దెలుపుచున్నాడు. బ్రిటను అమెరికా రష్యాదేశాల సైన్యాలు ఏకముగా యుద్ధచర్యలు సాగించేవిషమున కొన్ని నిర్ణయాలు జరిగినట్లుజర్మనులు నమ్ముచున్నారు. ఈ సమష్టి యుద్ధచర్యలు బాల్కనులలో జరుగవనన్నీ అవి బహుశా ఉత్తరయూరోపులో నార్వే ఫిన్లాండులలో సాగవచ్చునని నాజీల అభిప్రాయం.

జర్మనీ స్వీడెను దేశాల మధ్యకలిగిన విభేదాల విషయమునుకూడా మాస్కో సంభాషణలలో ప్రస్తావ వచ్చినదని జర్మనులు తలపుచున్నట్లు కూడా యీవిలేఖరి వ్రాస్తున్నాడు.

సైనికపడంబడిక లేదనియే యెంచవలెను

లండను, నవంబరు 8:—

మాస్కో ఒప్పందముగూర్చి యీవారు జర్మను ఓవర్సీస్ రేడియో వ్యాఖ్యానం చేస్తూ యిట్లు చెప్పెను.

మాస్కోలో ఎట్టిసైనిక ఒడంబడికయు గావించుకోలేదనియు ప్రకటనబట్టిఊహించుకోవచ్చును. యూరోపు అంతటనూ బోల్షివిజము వ్యాపింపకుండా రక్షించుటకు బ్రిటనుగాని అమెరికాగాని ఉద్దేశించియుండలేదని మరోమారు విదితమైనది.

తమ స్నేహితులైన రాజకీయపక్షాలు రాజ్యాంగవిషయాలలో జయము కలిగినట్లు కొప్పగా చాటుతున్నప్పటికీ నిజపరిస్థితి ఎరిగిన మార్షలు స్టాలిన్ మాత్రం సైనికవిజయాలమీదనే దృష్టిని కేంద్రీకరించి తత్ప్రయత్నమునసే యుండెను. యూరోపును రక్షించునది జర్మనుసైన్యబలము తప్ప వేరు కాదు.

"నా కుమార్తె సౌ॥ దాక్షాయని, 20 సం॥ముల వయస్సుగలది. గత రెండు సం॥లనుండి క్షయతో బాధపడుచుండెను. 103 డిగ్రీల జ్వరముండెడిది. మద్రాసు, త్యాగరాయనగర్, నాగేశ్వరరావురోడ్డు నందున్న కల్ప పండిట్ ఇ. శ్రీనివాసాచారిగారి కల్పచికిత్స పొందినతర్వాత దాదాపు గత రెండుమాసాలనుండి ఆమెకు జ్వరము రావటముపోయి, ఆరోగ్యంకూడా బాగుపడింది.

(సం.) కె. ఎం. రంగయ్యచెట్టి, ప్రొప్రయిటర్,

12-10-43. అన్నూర్ ఖాస్ బగవత్, అన్నూర్.

జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరు కైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్ రోడు - - - మధుర.

వసంతకుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణముఖవ్యాధులు, శుక్రనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు హడబిడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్య "లివర్ క్యూర్"

నోటీసు

మా వైద్యుడు యీ దిగువ పట్టణములకు విచ్చేయును. పసిబిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులన్నిటిని గురించి, ఆయాస్థలములందు ఆయా తేదీలలో ఉదయం గం. 9 నుంచి గం. 11-30 వరకు, మధ్యాహ్నం గం. 3-30 నుంచి సాయంకాలం గం. 6 లవరకు వారితో సంప్రదింపవచ్చును.

స్థలము	తేదీ	చిరునామా
రాజమండ్రి	నవంబరు 4, 5	మెసర్సు ఈశ్వరదాస్ అండ్ కో.
కాకినాడ	నవంబరు 7, 8	రామకృష్ణ లంచ్ హోం.
పెద్దాపురం	నవంబరు 10	ట్రావెలర్సు బంగళా.

మద్రాసు జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు కుంభకోణం

శోచనీయమైన విషయము.

కోటా, తదితర నిర్బంధాలవల్ల వైద్యులకు, ప్రజలకు ఏంజియర్సు ఎమల్షను Angier's Emulsion స్టాకు తక్కువకావడం శోచనీయమైన విషయం.

మార్కెటులకు సరకు సరఫరాచేయుటకు మా శాయశక్తులా పోటుపడుతున్నామని మా ఖాతాదారులందరు తెలిసికొనగోరెదము. కాని యీ యుద్ధ పరిస్థితులవలన, ఒక్కొక్కప్పుడు సరఫరాలు చాలినంత ఉండకపోవచ్చును.

పత్రికలను నిందింపవద్దు—వారు మా సరకులలోలేగుకుండా, యితరసరకుల లోటునుకూడా భరింపవలెను. 'ఏంజియర్సు ఎమల్షన్' 'Angier's Emulsion' సరఫరాలను పొందటానికి, మాపట మాత్రుడు చేయగల్గినంతలో వారుచేశారంటే, మీరు నమ్ముతారని మంచుతాము. ప్రస్తుత క్లిష్టపరిస్థితుల వల్ల సరుకు యిప్పుడు తగ్గింది. కాని యిది తాత్కాలికము మాత్రమే.

ANGIER'S Emulsion



ఈ యన

●●● ఒక్కడే వారి కుటుంబములో ఆర్జనపరుడు. ఆతడు చిరంజీవియై, మంచి అదృష్టవంతుడుగా నుండవలెనని మేము కోరుచున్నాము. కాని ఇప్పుడు పరిస్థితులు అస్థిరముగా నున్నవి. ఆతని కేమైన సంభవించినచో ఆయన కుటుంబమును చూచువా రెవరు?

ఆయన భీమా చేసికొన్నచో

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీవారే.

నేషనల్ ఇన్సూరెన్సు

కంపెనీ, లిమిటెడ్.

7, కౌన్సిల్ హౌస్ వీధి, కలకత్తా.

మద్రాసుబ్రాంచి : 362 చైనాబజారురోడ్డు, ఎస్ప్లనేడు, మదరాసు.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.